http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

మంగళవారం 12 నవంబర్ 2024

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad




# దేశంలో ఉన్నవి రెండే పరివార్లు



- ఒకటి మోదీ పరివార్.. రెండోది గాంధీ పరివార్
- ప్రజల మధ్య వైషమ్యాలు రెచ్చగొట్టేందుకు మోదీ పరివార్ పనిచేస్తోంది
- దేశ సమైక్యతకు గాంధీ పరివార్ కృషి చేస్తోంది
- దేశ ప్రజలకు మెరుగైన విద్య అందించేందుకు ఆనాడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఎడ్యుకేషన్ పాలసీని తీసుకొచ్చారు
- ముస్లింలను మేము ఓటర్లుగా చూడటంలేదు
- సోదరులుగా, కుటుంబ సభ్యులుగా భావిస్తున్నాం
- హిందూ ముస్లింలు తెలంగాణ ప్రభుత్వానికి రెండు కళ్లలాంటి వారు

హైదరాబాద్

రాష్ట్రంలో కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావడంలో మైనారిటీలు కీలక పాత్ర పోషించారని, హిందూ ముస్లింలు తెలంగాణ ప్రభుత్వానికి రెండు కళ్లలాంటి వారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. మీరంతా అండగా ఉంటే విద్య, వైద్యం, ఉపాధి విషయంలో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించుకుందామని అన్నారు. సోమవారం రవీంద్రభారతిలో జాతీయ విద్యా దినోత్సవం, మైనార్టీ సంక్షేమ దినోత్సవ వేడుకలు జరిగాయి... ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో ఉన్నవి రెండే పరివార్లు అని, ఒకటి మోదీ పరివార్ రెండోది గాంధీ పరివార్ అని అన్నారు. ప్రజల మధ్య వైషమ్యాలు రెచ్చగొట్టేందుకు మోదీ పరివార్ పనిచేస్తోందని, దేశ సమైక్యతకు గాంధీ పరివార్ కృషి చేస్తోందని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. దేశ ప్రజలకు మెరుగైన విద్య - మిగతా3లో



# ఢిల్లీలో డెంగీ ఉధృతి

- భారీగా నమోదవుతున్న కేసులు
- అక్టోబర్ నెలలో మొత్తం 2,431 మందికి డెంగీ
- ఈ నెల తొలి 10 రోజుల్లోనే ఆ సంఖ్య 472కు చేరింది.
- ఈ ఏడాది ఇప్పటివరకు మొత్తం 4,533 డెంగీ కేసులు నమోదు
- సుల విస్తృతి నేపథ్యంలో అప్రమత్తమైన ఢిల్లీ సర్కారు

# ఆర్టీసీ ప్రయాణికులకు శుభవార్త

- మెట్రో ఎక్స్‌ప్రెస్ పాస్‌లపై 10 శాతం రాయితీ
- ఇతర రాష్ట్రాలకు వెళ్లే అన్ని టీజీఎస్ ఆర్టీసీ ఏసీ బస్సుల్లో ఈ డిస్కౌంట్
- మెట్రో ఎక్స్‌ప్రెస్‌తో పాటు మెట్రో డీలక్స్, గ్రీన్ మెట్రో, ఎయిర్‌పోర్ట్ పుష్పక్ బస్ పాస్ కలిగిన ప్రయాణికులు ఈ రాయితీని పొందే అవకాశం



హైదరాబాద్

ఆర్టీసీ ప్రయాణికులకు టీజీఎస్ ఆర్టీసీ శుభవార్త చెప్పింది. మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్ పాస్ కలిగిన ప్రయాణికులు తమ వద్ద ఉన్న బస్‌పాస్‌లతో లహరి, రాజధాని, గరుడ ప్లస్, ఈ-గరుడ తదితర ఏసీ సర్వీసుల్లో ప్రయాణిస్తే టికెట్‌పై 10 శాతం రాయితీని పొందొచ్చని ఆర్టీసీ తెలిపింది. తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాలకు వెళ్లే అన్ని టీజీఎస్ ఆర్టీసీ ఏసీ బస్సుల్లో ఈ డిస్కౌంట్ వర్తిం చనుందని పేర్కొంది. మెట్రో ఎక్స్‌ప్రెస్‌తో పాటు మెట్రో డీలక్స్, గ్రీన్ మెట్రో, ఎయిర్‌పోర్ట్ పుష్పక్ బస్ - మిగతా3లో

# బీజేపీకి బీఆర్ఎస్ బీ టీమ్

- మహారాష్ట్ర ఎన్నికల్లో బీజేపీకి లబ్ధి చేసేందుకు ప్రయత్నిస్తోంది
- పంచాయితీ రాజ్, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క
- కాంగ్రెస్ పార్టీ అమలు చేసిన సంక్షేమాన్ని కక్షపూరితంగా విస్మరిస్తున్నారు
- రాష్ట్రాన్ని రెండుసార్లు పరిపాలించిన బీఆర్ఎస్ ఎన్నో తప్పుడు పాల్పడింది



హైదరాబాద్

తొమ్మిదేళ్ల పాలనలో తెలంగాణను అప్పుల పాలుచేసిన బీఆర్ఎస్ పార్టీ.. మహారాష్ట్ర ఎన్నికల్లో బీజేపీకి లబ్ధి చేసేందుకు ప్రయత్నిస్తోందని పంచాయితీ రాజ్, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క విమర్శించారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అమలు చేసిన సంక్షేమాన్ని కక్షపూరితంగా విస్మరిస్తున్నారన్న సీతక్క.. మహారాష్ట్రలో బీజేపీకి.. బీఆర్ఎస్ బీ-టీమ్ గా పనిచేస్తుందని అన్నారు. రాష్ట్రాన్ని రెండుసార్లు పరిపాలించిన బీఆర్ఎస్ ఎన్నో తప్పుడు పాల్పడిందని, వాటికి సంబంధించిన కేసుల నుంచి తప్పించుకునేందుకే - మిగతా3లో



# యువతతోనే వికసిత భారత్ కలల సాకారం

- వికసిత భారత్ ఆలోచనతో ప్రతి ఒక్కరూ మమేకం కావాలి
- ఎవరెవరు ఎక్కడున్నా వికసిత్ భారత్ కోసం తమ వంతు భాగస్వామ్యం అందించాలి
- "నేను, మీరు, మనమంతా వికసిత్ భారత్ కోసం ప్రజలను ప్రోత్సహించాలి
- యువత ఆలోచనలకు పదునుపెట్టడం ద్వారా మాత్రమే ఏ దేశమైన అభివృద్ధి పథంలోకి వెళ్తుంది
- ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ

# మీ పని అయిపోయింది



- కేసీఆర్‌పై రేవంత్ సెటైర్లు
- తెలంగాణలో అసెంబ్లీకి ఎగ్గొట్టి ఇంటికి పరిమితమయ్యే వారిని చూస్తున్నాం
- ఇదేనా ప్రజలు మీకు ఇచ్చిన భాధ్యత.. మీ పని అయిపోయింది..
- తెలంగాణ రాష్ట్రాన్ని నిరుద్యోగ యువత, ఉద్యోగాలను సాధించుకోవాలన్న లక్ష్యంతో సాధించుకున్నారు
- గత ప్రభుత్వం నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన కల్పించే విషయంలో పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరించి, వారి గురించి ఆలోచించిన పరిస్థితి లేదు

హైదరాబాద్

బడికి ఎగ్గొట్టే వారిని చూసే ఉంటాం మనం. కానీ తెలంగాణలో అసెంబ్లీకి ఎగ్గొట్టి ఇంటికి పరిమితమయ్యే వారిని చూస్తున్నాం. ఇదేనా ప్రజలు మీకు ఇచ్చిన భాధ్యత.. మీ పని అయిపోయింది.. తెలంగాణ సమాజం మొత్తం ఎప్పుడో మరిచిపోయిందంటూ.. మాజీ కేసీఆర్ ను ఉద్దేశించి సీఎం రేవంత్ రెడ్డి సెటైరికల్ కామెంట్స్ చేశారు. ఖైరతాబాద్ ఆర్టీఏ కార్యాలయం ఆవరణంలో కొత్తగా ఎంపికైన అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లకు నియామక పత్రాలను అందజేసే కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, పలువురు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఉద్యోగాలకు నియమితులైన వారికి నియామక పత్రాలు - మిగతా3లో



# గిరిజనులందరికీ జరిగిన అవమానం

- చంపయి సోరెన్‌ను అవమానించి సీఎం పీఠం నుంచి దింపేశారు
- అవినీతిని ఆపేయమని ఆయన చెప్పిన మాటలు జేఎంఎంకు నచ్చకపోవడంతోనే ఆయనను సీఎం పదవి నుంచి దించేశారు
- హేమంత్ సోరెన్ సారథ్యంలోని జారా?ండ్ ప్రభుత్వానికి కుంభకోణాలు పరిపాటిగా మారింది
- ఆదివాసీలు, దళితులు, వెనుకబడిన తరగతుల వారికి తాము భరోసా నిలుస్తాం

# మోకరిల్లేందుకే ఢిల్లీకి కేటీఆర్



- ఆ కేసులో ఎవరిని జైల్లో పెడతామో చెప్పలేదు
- తనపై వస్తున్న కేసుల నుంచి తప్పించుకోవడానికే కేటీఆర్ ఢిల్లీ టూర్ అని విమర్శ
- కేంద్రం సాయం కోసం వెళదామంటే ఎవరూ రావడం లేదని ఆరోపణ
- కార్ రేస్ కేసులో విచారణకు గవర్నర్ అనుమతి కోరినట్లు వెల్లడి
- ఆత్మరక్షణ కోసం కేటీఆర్ ఢిల్లీకి వెళుతున్నాడన్న మంత్రి

రాజన్న సిరిసిల్ల

కార్ రేసింగ్ కేసులో తాము ఎవరినీ జైల్లో పెడతామని చెప్పలేదని, కానీ కేటీఆర్ మాత్రం కేంద్రం వద్ద మోకరిల్లేందుకు ఢిల్లీకి పరుగెత్తుతున్నాడని మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. తనపై వస్తున్న ఆరోపణలు నుంచి, కేసుల నుంచి తప్పించుకోవడానికి ఆయన ఢిల్లీ టూర్ అన్నారు. హైదరాబాద్‌లోని ఖైరతాబాద్ రవాణా శాఖ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... తెలంగాణకు కేంద్రం సహాయం కోసం ఢిల్లీకి కలిసి వెళదామంటే రావడం లేదని, కేసుల గురించి మాత్రం వెళుతున్నారని ఆరోపించారు. ఢిల్లీకి వెళ్లి అమృత్ పథకంలో అక్రమాలు జరిగాయని ఫిర్యాదు చేస్తానని కేటీఆర్ చెబుతున్నారని... కానీ కార్ రేస్‌కు సంబంధించిన విచారణకు గవర్నర్ అనుమతిని తాము కోరడంతోనే ఆయన ఢిల్లీకి వెళుతున్నారన్నారు. తాము ప్రత్యేకంగా ఎవరినీ జైల్లో పెడతామని చెప్పలేదని తెలిపారు. కానీ తన ఆత్మరక్షణ కోసం కేంద్రం వద్ద మోకరిల్లేందుకు వెళుతున్నాడని వ్యాఖ్యానించారు. అమృత్ - మిగతా3లో




# సీజేఐగా ఖన్నా ప్రమాణం

- భారత 51వ చీఫ్ జస్టిస్‌గా సంజీవ్ ఖన్నా ప్రమాణస్వీకారం
- జస్టిస్ ఖన్నాతో ప్రమాణస్వీకారం చేయించిన ప్రెసిడెంట్ ద్రౌపది ముర్ము
- రాష్ట్రపతి భవన్‌లో కార్యక్రమం.. ప్రధాని, మాజీ సీజేఐ సహా ప్రముఖుల హాజరు
- 2025 మే 13 వరకు సీజేఐగా బాధ్యతలు నిర్వహించనున్న జస్టిస్ ఖన్నా

# గిరిజనులందరికీ జరిగిన అవమానం

**సరైకెలా:** జార్ఖాండ్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్‌పై కేంద్ర హోం మంత్రి అమిత్‌షా విరుచుకుపడ్డారు. జేఎంఎంకు ఏళ్ల తరబడి విధేయుడిగా ఉన్న చంపయి సోరెన్‌ను అవమానించి సీఎం పీఠం నుంచి దింపేశారని, ఇది ఆయనకు మాత్రమే జరిగిన అవమానం కాదని, గిరిజనులందరికీ జరిగిన అవమానమని అన్నారు. సరైకెలాలో సోమవారంనాడు జరిగిన ఎన్నికల ప్రచారసభలో అమిత్‌షా మాట్లాడుతూ, హేమంత్ సోరెన్‌కు బాసటగా ఏళ్ల తరబడి జేఎంకు చంపయి సోరెన్ పనిచేశారని, అవినీతిని ఆపేయమని ఆయన చెప్పిన మాటలు జేఎంఎంకు నచ్చకపోవడంతోనే ఆయనను సీఎం పదవి నుంచి దించేశారని చెప్పారు. చొరబాటుదార్ల సమస్యను చంపయి సోరెన్ ప్రశ్నిస్తే ఆయనను గద్దె దిగిపొమ్మారని వివరించారు. కాంగ్రెస్ నేత అలంఘీర్ అలమ్ ఇంట్లో రూ.30 కోట్లకు పైగా పట్టుబడిన విషయాన్ని అమిత్‌షా ప్రస్తావిస్తూ, 27 కౌంటింగ్ మిషన్లతో పట్టుబడిన సొమ్మును లెక్కించారని, ఈ డబ్బంతా ఎక్కడదని ప్రశ్నించారు. ఇదంతా జారా?ండ్ ప్రజలకు మోదీ పంపిన సొమ్మని, దానిని హేమంత్ సోరెన్ ప్రభుత్వం హస్తగతం చేసుకుందని చెప్పారు. రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం వస్తే ఈ వ్యక్తులందర్నీ కటకటాల వెనక్కి పంపిస్తుందని చెప్పారు.



### స్కామ్‌లు వారికి పరిపాటి..

హేమంత్ సోరెన్ సారథ్యంలోని జార్ఖాండ్ ప్రభుత్వానికి కుంభకోణాలు పరిపాటిగా మారిందని అమిత్‌షా ఆరోపించారు. ఎంజీఎన్ఆర్జీఏలో రూ.1,000 కోట్ల కుంభకోణానికి వాళ్లు (జేఎంఎం-కాంగ్రెస్-ఆర్జేడీ) పాల్పడ్డారని, రూ.300 కోట్ల భూ కుంభకోణం, రూ.1,000 కోట్ల గనుల కుంభకోణం, వేలాది కోట్ల లిక్కర్ కుంభకోణం చోటుచేసుకున్నాయని చెప్పారు. ఇది కుంభకోణాల ప్రభుత్వమని, ఒకవైపు 'ఇండియా' కూటమి తమ కార్యకర్తలను మిలనీయర్లు చేసేందుకు పనిచేస్తుండగా, మరోవైపు మోదీ మన ఆడపడుచులను "లక్‌పతి దీదీ"లుగా తీర్చిదిద్దేందుకు శ్రమిస్తున్నారని అన్నారు. హేమంత్ సోరెన్ ప్రభుత్వంలో పరీక్షా పత్రాల లీకేజీలకు పాల్పడుతున్న వారిపై కూడా బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే తగు చర్యలు తీసుకుంటుందని చెప్పారు.

### ఆదివాసీల రిజర్వేషన్‌పై..

ముస్లింలకు రిజర్వేషన్లు ఇస్తామంటూ కాంగ్రెస్ పార్టీ మహారాష్ట్రలో హామీలిచ్చిందని, అదే జరిగితే ఆదివాసీలు, దళితుల రిజర్వేషన్లను తగ్గించేస్తారని, జారా?ండ్ ప్రజలు దీనిని అంగీకరిస్తారా అని అమిత్‌షా ప్రశ్నించారు. అయితే ఆదివాసీలు, దళితులు, వెనుకబడిన తరగతుల వారికి తాము భరోసా నిలుస్తామని, ఎవరూ ఆందోళన పడాల్సిన పనేమీ లేదని అన్నారు. వారికి కేటాయించిన రిజర్వేషన్ల జోలికి ఎవర్నీ వెళ్లనిచ్చే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. జారా?ండ్‌లో చొరబాటుదారులు పెరగడంతో ఆదివాసీల జనాభా తగ్గిపోతోందని, బీజేపీ అధికారంలోకి వస్తే చొరబాట్లను పూర్తిగా అరికడతామని, చొరబాటుదారులు గిరిజన అమ్మాయిని పెళ్లి చేసుకుంటే ఆ పిల్ల ఆస్తి అతని పేరును బదిలీ కాకుండా చట్టం తెస్తామని హామీ ఇచ్చారు. కాగా, జారా?ండ్ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ రెండు విడతలుగా ఈనెల 13, 20 తేదీల్లో జరుగనుంది. నవంబర్ 23 ఫలితాలు వెలువడతాయి. గత అసెంబ్లీ ఎన్నికల్లో జేఎంఎం 30 సీట్లు, బీజేపీ 25 సీట్లు, కాంగ్రెస్ 16 సీట్లు గెలుచుకున్నాయి.

# యువతతోనే వికసిత భారత్ కలల సాకారం

**న్యూఢిల్లీ:** అభివృద్ధి భారతం కలల సాకారానికి యువతను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. వికసిత భారత్ ఆలోచనతో ప్రతి ఒక్కరూ మమేకం కావాలని, ఎవరెవరు ఎక్కడున్నా వికసిత్ భారత్ కోసం తమ వంతు భాగస్వామ్యం అందించాలని పిలుపునిచ్చారు. గుజరాత్‌లోని వడ్తాల్‌లో ప్రఖ్యాత శ్రీ స్వామినారాయణ్ మందిర్ 200వ వార్షికోత్సవంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రధాని పాల్గొని ప్రసంగించారు. "నేను, మీరు, మనమంతా వికసిత్ భారత్ కోసం ప్రజలను ప్రోత్సహించాలి. ముఖ్యంగా యువత ఆలోచనను ప్రోత్సహించి వికసత్ భారత్ కలలను సాకారం చేయాలి. అభివృద్ధి భారతం కలల సాకారంలో తొలుత దేశం స్వయం సమృద్ధి సాధించాలి. ఇందుకోసం బయట నుంచి ఎవరో సాయం రారు, మనమే దీన్ని స్వయంగా సాధించాలి. 'వోకల్ ఫర్ లోకల్' ప్రమోషన్‌తో ముందుకెళ్లాలి. కలిసికట్టుగా మనం ఉంటేనే ఇది సాధ్యం. కొందరు వ్యక్తిగత ప్రయోజనాల కోసం కులం, లింగ వివక్ష పేరుతో దేశాన్ని విడదీయాలనుకుం టున్నారు. ఇది దురదృష్టకరం. ఇలాంటి శక్తులను ఓడించాలి" అని ప్రదాని దిశానిర్దేశం చేశారు. యువత ఆలోచనలకు పదునుపెట్టడం ద్వారా మాత్రమే ఏ దేశమైన అభివృద్ధి పథంలోకి వెళ్తుందని లార్డ్ స్వామినారాయణ్ బోధించేవారని, అందుకోసం, యువతను విద్యావంతులను చేయడం, నిపుణులైన యువత అనివార్యమని చెప్పారు. తాను విదేశాలకు వెళ్లినప్పుడల్లా భారతదేశంలోని యువత తమ దేశానికి వచ్చి పనిచేయాలని అక్కడి వారు కోరుకుంటున్నారని, యువత కేవలం దేశ సమస్యలను పరిష్కరించడమే కాకుండా ప్రపంచ సమస్యలను కూడా పరిష్కరించేందుకు సన్నద్ధం కావాలని అన్నారు. యువత మాదక ద్రవ్యాల బారిన పడకుండా చూడటం చాలా ముఖ్యమని అన్నారు. ఆ దిశగా మనమంతా పనిచేయాలని, ఇలాంటి విషయాలపై మనం అప్రమత్తంగా



ఉన్నప్పుడే దేశం అభివృద్ధి వైపు దూసుకెళ్తుందన్నారు. డీ-అడిక్షన్ కోసం స్వామినారాయణన్ కమ్యూనిటీ చేస్తున్న కృషిని ప్రధాని ప్రశంసించారు. యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా సాధువులు, మహాత్ములు చేస్తున్న కృషి ఎంతో ఉందన్నారు. అయోధ్యనే ఉదాహరణగా తీసుకుంటే 500 ఏళ్ల తర్వాత మనందరి కల సాకారమైనందని, కాశీ, కేథార్ క్షేత్రాలను తీర్చిదిద్దిన తీరు మన కళ్లముందే ఉందని, సరికొత్త స్పృహ, కొత్త విప్లవం ప్రతిచోటా కనిపిస్తోందని అన్నారు. ఇదొక్కటే కాదు, వేలాది సంవత్సరాల క్రితం అపహరణకు గురైన మన దేవతా విగ్రహాలను గుర్తించడం, అవి తిరిగి తమ ఆలాయాలకు తిరిగవచ్చి కొలువుతీరడం మనం చూస్తున్నామని చెప్పారు. స్వామినారాయణ్ వందిర్ ఎన్నో దశాబ్దాలుగా ప్రజల సామాజిక, ఆధ్యాత్మిక జీవనంపై అమోఘమైన ప్రభావం చూపిస్తోందని ప్రధాని కొనియాడారు.

# సీఆర్‌పీఎఫ్ క్యాంపుపై దాడి...
# 11 మంది కుకీ మిలిటెంట్ల కాల్చివేత

**ఇంఫాల్:** మణిపూర్‌లో కుకీ మిలిటెంట్లు తెగబడ్డారు. జిరిబామ్ జిల్లాలోని సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ సోమవారంనాడు దాడికి పాల్పడ్డారు. వెంటనే అప్రమత్తమైన సీఆర్‌పీఎఫ్, అసోం రైఫిల్స్ బలగాలు ఎదురుకాల్పులకు దిగడంతో ఎన్‌కౌంటర్ చోటుచేసుకుంది. ఈ ఎన్‌కౌంటర్‌లో 11 మంది కుకీ మిలిటెంట్లు హతమయ్యారు. ఒక సీఆర్‌పీఎఫ్ జవాను గాయపడటంతో హుటాహుటిని ఆసుపత్రికి తరలించారు. మణిపూర్‌లో ఇంఫాల్ వ్యాలీకి చెందిన మెయితీలు, కొండ ప్రాంతాల్లో నివసించే కుకీల మధ్య గత ఏడాది మే నుంచి జరుగుతున్న జాతుల ఘర్షణ, హింసాకాండలో 200 మందికి పైగా ప్రాణాలు కోల్పోగా, వేలాది మంది నిరాశ్రయులయ్యారు.



### రైతులపై మిలిటెంట్ల కాల్పులు..

కాగా, సోమవారం ఉదయం మణిపూర్‌లోని ఇంఫాల్ ఈస్ట్ జిల్లాలో పొలాల్లో పనిచేస్తున్న రైతుపై సమీపంలోని హిల్‌టాప్ పొజిషన్ నుంచి మిలిటెంట్లు కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో రైతు గాయపడ్డాడు. వెంటనే అక్కడకు చేరుకున్న భద్రతా బలగాలు ఎదురుకాల్పులు జరిపారు. కొద్దిసేపు ఇరువైపులా కాల్పులు కొనసాగాయి. గాయపడిన రైతును సమీపంలోని పీహెచ్‌సీకి తరలించారు. ప్రస్తుతం అతను ప్రాణాపాయం నుంచి బయటపడ్డాడు. కొండ ప్రాంతాల నుంచి రైతులపై మిలిటెంట్లు కాల్పులు జరపడం వరుసగా ఇది మూడోరోజు. గత శనివారంనాడు బిష్ణుపూర్ జిల్లాలో పొలం పనులు చేసుకుంటున్న ఒక మహిళపై మిలిటెంట్లు చురాచాంద్‌పూర్ జిల్లా కొండ ప్రాంతాల నుంచి కాల్పులు జరపడంపై ఆమె మరణించింది. ఆదివారంనాడు కూడా ఇంఫాల్ ఈస్ట్ జిల్లాలోని సనసబి, సబున్కోక్ ఖునౌ, తంనపోక్పిలో ఇదే తరహా దాడులు జరిగాయి.

# కాషాయం రంగు, దేవుడంటే ఖర్గే కాంగ్రెస్‌కు పడదు

**నాగపూర్:** ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌పై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే చేసిన వ్యాఖ్యలకు మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ కౌంటర్ ఇచ్చారు. కాంగ్రెస్‌కు కానీ, ఆ పార్టీ అధ్యక్షుడికి కానీ కాషాయం రంగు అండే పడదని అన్నారు. శతాధిక వత్సరాల ఆ పార్టీ దేవుడికి కూడా వ్యతిరేకమని చెప్పారు. మల్లికార్జున్ ఖర్గే ఆదివారంనాడు జరిగిన 'సంవిధాన్ బచావో సమ్మేళన్'లో యోగి ఆదిత్యనాథ్ పేరును నేరుగా ప్రస్తావించకుండా, సాధువులమని చెప్పుకునే చాలామంది ఇప్పుడు రాజకీయనాయకులుగా మారుతున్నారని, ముఖ్యమంత్రులు కూడా అవుతున్నారని అన్నారు. గోరఖ్‌నాథ్ మఠానికి ప్రధాన అర్చకుడిగా కూడా యోగి ఆదిత్యనాథ్ ఉన్నారు.

### సనాతన కాషాయం..

ఖర్గే వ్యాఖ్యలపై నాగపూర్ సౌత్ వెస్ట్‌లో రోడ్‌షో సందర్భంగా ఫడ్నవిస్ స్పందిస్తూ, కాంగ్రెస్ పార్టీకి కాషాయం అంటేనే



నచ్చదని, అయితే ఇది సఫ్రాన్ సనాతన్, సఫ్రాన్ ఇండియా, సఫ్రాన్ హిందుత్వ అని, దీనిని ఎవరూ ఆపలేరని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో చాలా దయనీయంగా ఉందని, ఆ పార్టీని ఎవరూ నమ్మరని చెప్పారు. గతంలోనూ కాంగ్రెస్ వాగ్దానాలు చేయడమే కానీ అమలులో మాత్రం విఫలమైందన్నారు. నాగపూర్ సౌత్ వెస్ట్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజలు తనను ఆరోసారి గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని, తాను, తన కుటుంబం చేసిన పనులను వారెవరూ మరిచిపోలేదని చెప్పారు.

### ఒవైసీది రజాకార్ల వారసత్వం..

ఏఐఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఒవైసీపై ఫడ్నవిస్ మాట్లాడుతూ, తల్లీచెల్లెళ్ల గౌరవాన్ని లూటీ చేసిన రజాకార్ల వారసత్వాన్ని ఒవైసీ కొనసాగిస్తున్నారని అన్నారు. ఆయన నుంచి తాము నేర్చుకునేది లేదని, ఆయనకున్న నాలెడ్జ్ అంతంతమాత్రమేనని అన్నారు. దేశంలోని 52 శాతం పెట్టుబడులు మహారాష్ట్రలో ఉన్నాయని, హైదరాబాద్‌లో కాదని గుర్తుచేశారు. ఆర్థిక వాస్తవాలను ఒవైసీ గుర్తెరగాలని హితవు పలికారు.

## 'డిజిటల్ అరెస్ట్' నుంచి వ్యాపారిని కాపాడిన పోలీసులు



**భోపాల్:** సైబర్ మోసగాళ్ల 'డిజిటల్ అరెస్ట్' నుంచి ఒక వ్యాపారిని పోలీసులు కాపాడారు. ట్రాయ్, సీబీఐ, ముంబై క్రైమ్ బ్రాంచ్ అధికారులమంటూ డబ్బుల కోసం వ్యాపారిని బెదిరించిన స్కామర్ల ప్లాన్‌ను భగ్నం చేశారు. మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లో ఈ సంఘటన జరిగింది. అరేరా కాలనీకి చెందిన బిజినెస్ మ్యాన్ వివేక్ ఒబెరాయ్‌కు శనివారం మధ్యాహ్నం 1 గంట సమయంలో ఒక ఫోన్ కాల్ వచ్చింది. టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా (ట్రాయ్) అధికారినని ఒక వ్యక్తి పేర్కొన్నాడు. సీబీఐ, ముంబై క్రైమ్ బ్రాంచ్ అధికారులుగా పేర్కొన్న వ్యక్తులతో అతడి కాల్‌ను కనెక్ట్ చేశాడు. కాగా, వివేక్ ఒబెరాయ్ ఆధార్‌తో పలు బోగస్ బ్యాంకు ఖాతాలున్నాయని స్కామర్లు ఆరోపించారు. ఆయన పేరుతో కొనుగోలు చేసిన సిమ్ కార్డులను చట్టవిరుద్ధ కార్యకలాపాలు, మార్కెటింగ్ కోసం వినియోగించారని తెలిపారు. ఈ నేపథ్యంలో ఆయనను 'డిజిటల్ అరెస్ట్' చేసినట్లు భయపెట్టారు. స్కైప్ వీడియో యాప్‌ను డౌన్‌లోడ్ చేయాలని, ఆ గదిలోనే ఉండాలని చెప్పారు. మరోవైపు 'డిజిటల్ అరెస్ట్' గురించి వివేక్ ఒబెరాయ్ వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో పోలీసులు ఆయన ఇంటికి చేరుకున్నారు. స్కైప్ వీడియో ద్వారా సైబర్ మోసగాళ్లతో మాట్లాడారు. వారి ఐడీ వెరిఫికేషన్ కోసం డిమాండ్ చేయగా వీడియో కాల్‌ను కట్ చేశారు. కాగా, 'డిజిటల్ అరెస్ట్' సందర్భంగా ఆ వ్యాపారి బ్యాంకు వివరాలను సైబర్ నేరగాళ్లు పొందారని పోలీస్ అధికారి తెలిపారు. అయితే ఆయన వారికి మనీ ట్రాన్స్‌ఫర్ చేయలేదని చెప్పారు. ఈ సంఘటనపై సెబర్ సెల్ దర్యాప్తు చేస్తున్నదని వెల్లడించారు.

## సీజేఐగా ఖన్నా ప్రమాణం

**న్యూఢిల్లీ :** భారత సుప్రీంకోర్టు 51వ ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ)గా జస్టిస్ సంజీవ్ ఖన్నా సోమవారం ఉదయం ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్రపతి భవన్ లో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ, తాజా మాజీ సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్, కేంద్రమంత్రులు అర్జున్ రామ్ మేఘ్వాల్, కిరణ్ రిజిజు,



మనోహర్ లాల్ ఖట్టర్, హర్దీప్ సింగ్ పురి, రాజ్ నాథ్ సింగ్, ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా తదితరులు పాల్గొన్నారు.సీజేఐగా జస్టిస్ డి.వై. చంద్రచూడ్ పదవీకాలం ఆదివారంతో ముగిసిన విషయం తెలిసిందే. ఆయన స్థానంలో కొత్త సీజేఐగా జస్టిస్ సంజీవ్ ఖన్నా బాధ్యతలు స్వీకరించారు. వచ్చే ఏడాది మే 13వరకు ఈయన పదవిలో కొనసాగనున్నారు. సంజీవ్ ఖన్నా ఎన్నికల బాండ్లు, అధికరణం 370 తదితర కేసుల్లో కీలక తీర్పులిచ్చారు. 2019 జనవరి నుంచి సుప్రీంకోర్టులో న్యాయమూర్తిగా కొనసాగుతున్న జస్టిస్ సంజీవ్ ఖన్నా.. ఆరేళ్లలో 117 తీర్పులు ఇచ్చారు. 456 తీర్పుల్లో సభ్యుడిగా భాగస్వాములయ్యారు.

## ఆకట్టుకున్న భారత్ - ఇండోనేషియా గరుడ శక్తి విన్యాసాలు..!



'గరుడ శక్తి' పేరిట భారత్, ఇండోనేషియా ప్రత్యేక బలగాలు ఉమ్మడిగా ప్రదర్శిస్తున్న విన్యాసాలు ఆకట్టుకున్నాయి. ఇరు దేశాల మధ్య సైనిక సహకారం, అవగాహనే లక్ష్యంగా నవంబర్ 1న జకార్తాలో ప్రారంభమైన ఈ ప్రత్యేక దళాల విన్యాసాలు నవంబర్ 12 వరకు కొనసాగుతాయి. భారత్ నుంచి 25 మంది సిబ్బందితో కూడిన బృందం జకార్తాలోని సిజాంటుంగ్‌కు వెళ్లింది. భారత ఆర్మీ తరఫున పారాచూట్ రెజిమెంట్ (స్పెషల్ ఫోర్సెస్) నుంచి సైనికులు ప్రాతినిధ్యం వహించగా.. ఇండోనేషియా నుంచి 40 మంది సైనిక సిబ్బందితో కూడిన ప్రత్యేక దళం కొపాసస్ ప్రాతినిధ్యం వహించింది. 'గరుడ శక్తి 24'లో భాగంగా నిర్వహించిన ఈ విన్యాసాలు ఇరు దేశాలకు చెందిన ప్రత్యేక దళాల మధ్య పరస్పర అవగాహన, ద్వైపాక్షిక సహకారాన్ని పెంపొందించడమే లక్ష్యంగా కొనసాగుతు న్నాయి. ప్రత్యేక ఆపరేషన్లకు ప్రణాళిక, పర్యవేక్షణ, ప్రత్యేక దళాల నైపుణ్యాలను అభివృద్ధి చేయడం, ఆయుధాలు, పరికరాలు, ఆవిష్కరణలు, ఎత్తుగడలపై సమాచారాన్ని పంచుకో వడం వంటివి కీలకాంశాలుగా ఉన్నాయి. ఈ విన్యాసాల ద్వారా అటవీ ప్రాంతాల్లో సంయుక్త ఆపరేషన్లు చేపట్టడం, ఉగ్రవాదుల శిబిరాలపై దాడులు వంటి అంశాలపై ప్రత్యేక దళాల నైపుణ్యాలను మెరుగుపరుచుకోవడం, ఇరు సైన్యాల మధ్య సంబంధాలను బలోపేతం చేసుకోవడంతోపాటు ఉత్తమ అభ్యాసాలను పంచుకునే అవకాశం కలుగుతుంది.

## ఢిల్లీలో డెంగీ ఉధృతి..



దేశ రాజధాని ఢిల్లీలో డెంగీ వేగంగా విస్తరిస్తోంది. అక్టోబర్‌లో భారీ సంఖ్యలో కేసులు నమోదయ్యాయి. నవంబర్‌లో కూడా వేగంగా కేసులు పెరుగుతున్నాయి. అక్టోబర్ నెలలో మొత్తం 2,431 మంది డెంగీ బారినపడగా.. ఈ నెల తొలి 10 రోజుల్లోనే ఆ సంఖ్య 472కు చేరింది. దాంతో ఢిల్లీ ప్రజలు ఆందోళన చెందుతున్నారు. కేసుల విస్తృతి నేపథ్యంలో ఢిల్లీ సర్కారు కూడా అప్రమత్తమైంది. పరిస్థితిని అదుపు చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటోంది. ఢిల్లీలో ఈ ఏడాది ఇప్పటివరకు మొత్తం 4,533 డెంగీ కేసులు నమోదయ్యాయని ఢిల్లీ మున్సిపల్ కార్పోరేషన్‌కు చెందిన వెక్టర్ బార్న్ డిసీజెస్ రిపోర్టు తెలిపింది. 2023లో కూడా ఢిల్లీలో మొత్తం 9,266 డెంగీ కేసులు నమోదయ్యాయని, 19 మంది మరణించారని వెల్లడించింది. ఈ ఏడాది సెప్టెంబర్ వరకు డెంగీ కేసుల సంఖ్య తక్కువగానే ఉన్నప్పటికీ అక్టోబర్ నుంచి వేగంగా పెరగడం ఆందోళన కలిగిస్తోంది. ఈ ఏడాది నజఫ్‌గఢ్, దక్షిణ ఢిల్లీ, షాదరా (నార్త్), కరోల్ బాగ్, సెంట్రల్ ఢిల్లీల్లో డెంగీ కేసులు చాలా ఎక్కువగా నమోదయ్యాయి. డెంగీ కేసులు భారీగా ఉండగా.. మలేరియా, చికున్ గున్యా కేసులు మాత్రం తక్కువగా ఉండటం సంతోషించదగ్గ పరిణామం. ఢిల్లీలో ఈ ఏడాది ఇప్పటివరకు

# దేశంలో ఉన్నవి రెండే పరివార్లు

-మొదటిపేజీ తరువాయి

అందించేందుకు ఆనాడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఎడ్యుకేషన్ పాలసీని తీసుకొచ్చారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ముస్లింలను మేము ఓటర్లుగా చూడటంలేదని, సోదరులుగా, కుటుంబ సభ్యులుగా భావిస్తున్నామని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఒక్క మైనారిటీని కూడా ఎమ్మెల్యేగా గెలిపించుకోలేదని, అందుకే మైనారిటీ మంత్రి ఇచ్చే అవకాశం లేకుండా పోయిందన్నారు. కానీ షబ్బీర్ అలీని ప్రభుత్వ సలహాదారులుగా చేసామని, అమీర్ అలీ ఖాన్‌కు ఎమ్మెల్సీ ఇచ్చామని, కార్పొరేషన్ పదవులు ఇచ్చామని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

వైఎస్ రాజశేఖర్ రెడ్డి తరువాత ఇప్పటి వరకు సీఎంవోలో మైనారిటీ అధికారిని నియమించలేదని, మన ప్రభుత్వంలో సీఎంవోలో ఒక మైనారిటీ అధికారిని నియమించామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. దేశంలో మైనారిటీలకు ముఖ్యమంత్రులుగా, మంత్రులుగా కాంగ్రెస్ పార్టీ అవకాశం ఇచ్చిందన్నారు. మోదీ పరివార్‌తో ఉండాలో.. గాంధీ పరివార్‌తో ఉండాలో మీరే నిర్ణయించుకోండన్నారు. మహారాష్ట్రలో కాంగ్రెస్ అధికారంలోకి తీసుకొచ్చేందుకు




మైనారిటీలు కృషి చేయాలని పిలుపిచ్చారు. దేశంలో కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని, మహారాష్ట్రలో మహావికాస్ అగాడి కూటమిని అధికారంలోకి తీసుకొచ్చేందుకు కృషి చేయాలన్నారు. దేశంలో మోదీని ఓడించి రాహుల్ గాంధీని ప్రధానిగా చూసే వరకు విశ్రమించొద్దని సీఎం రేవంత్ రెడ్డి పిలుపిచ్చారు. మన ప్రభుత్వంలో సీఎంఓలో ఒక మైనారిటీ అధికారిని నియమించామన్నారు. వైఎస్ఆర్ తర్వాత ఇప్పటి వరకు సీఎంఓలో మైనారిటీ అధికారిని నియమించిన దాఖలాలు లేవన్నారు.అసెంబ్లీ ఎన్నికల్లో ఒక్క మైనారిటీని ఎమ్మెల్యేగా గెలిపించుకోలేదని, అందుకే మైనారిటీ మంత్రి ఇచ్చే అవకాశం లేకుండా పోయిందన్నారు. ఈ నేపథ్యంలో షబ్బీర్ అలీని ప్రభుత్వ సలహాదారుగా చేశామని, అమీర్ అలీఖాన్‌కు ఎమ్మెల్సీ ఇచ్చామన్నారు.

**జర్నలిస్టులకు సీఎం రేవంత్ రెడ్డి షాక్..**
**ఐదేండ్ల తర్వాతనే ఇండ్ల స్థలాలు..!**

తెలంగాణ జర్నలిస్టులకు సీఎం రేవంత్ రెడ్డి షాకిచ్చారు. జర్నలిస్టులందరికీ రేపోమాపో ఇండ్ల స్థలాలు ఇస్తామని ఊదరగొట్టిన రేవంత్ రెడ్డి.. జర్నలిస్టులకు హ్యాండిచ్చారు. ఇప్పట్లో ఇండ్ల స్థలాలు ఇవ్వమని, మళ్లీ అధికారంలోకి రాగానే జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇస్తామని రేవంత్ రెడ్డి చెప్పారు. మేము అధికారంలోకి రాగానే జర్నలిస్టుల ఇళ్ళ స్థలాలను క్లియర్ చేశాం. మొదటి విడత జర్నలిస్టుల ఇళ్ళ పట్టాలు పంపిణీ చేశాం. మీకు సోషల్ రెస్పాన్స్ బులిటీ ఉండాలి. రెండో విడత కూడా ఇస్తాం. రెండో సారి అధికారంలోకి రాగానే అవి కూడా ఇస్తాం. జర్నలిస్టులకు నా విజ్ఞప్తి. మీరు కూడా తమ ప్రభుత్వానికి సహకరించాలని జర్నలిస్టులను రేవంత్ రెడ్డి కోరారు.

# మోకరిల్లేందుకే ఢిల్లీకి కేటీఆర్

-మొదటిపేజీ తరువాయి

పథకంలో అక్రమాలు జరిగాయని భావిస్తే ఫిర్యాదు చేసుకోవచ్చని... కానీ విచారణ నుంచి తప్పించుకోవడానికి ఢిల్లీకి వెళుతున్నట్లుగా తెలుస్తోందన్నారు.

కేటీఆర్ విచారణకు సహకరించి... చిత్తశుద్ధి నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నెల 14 నుంచి ఏడాది పాలన విజయోత్సవాలు జరుపుతామన్నారు. ప్రభుత్వ విజయాలను ప్రతిపక్షాలు జీర్ణించుకోలేకపోతున్నాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన ప్రతి మంచి పనిని ప్రజలకు వివరిస్తామన్నారు. రవాణాశాఖకు మరింత గౌరవం పెరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు. త్వరలో తెలంగాణ రవాణా శాఖ లోగోను విడుదల చేస్తామని వెల్లడించారు.

బీఆర్ఎస్ పార్టీ అధ్యక్ష పదవి, కార్యనిర్వాహక పదవి , ప్రతిపక్ష పదవి బీసీ లకు, ఎస్సీలకు ఇవ్వాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు అన్యాయం చేసిన బీఆర్ఎస్ మాట్లాడే అర్హత ఎక్కడిదని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో జరుగుతున్న కుల సర్వే దేశ వ్యాప్తంగా జరగాలని డిమాండ్ ఉందన్నారు. బీజేపీ, బీఆర్ఎస్‌లు సర్వేపై అక్కడక్కడా అప్రతిష్టపాలు చేయాలని చూస్తున్నారని మండిపడ్డారు. రాజకీయ పార్టీల రెచ్చగొట్టే వ్యాఖ్యలకు ప్రభావితం కావద్దని ప్రజలను మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. వేములవాడ రాజన్నను మంత్రి పొన్నంతో పాటు ప్రభుత్వ విప్ వేములవాడ



ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, మాజీ మంత్రి కనుమూరి బాపిరాజు దర్శించుకున్నారు.

**కేటీఆర్ వ్యాఖ్యలు ఇవే..**


ఆదివారం హనుమకొండలోని బీఆర్ఎస్ కార్యాలయంలో మాజీ మంత్రి కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. బీసీలను వెన్నుపోటు పొడిచిన కాంగ్రెస్ పార్టీ ప్రజలకు బేషరుతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఏడాది కిందట కామారెడ్డి జిల్లా కేంద్రంలో ప్రకటించిన బీసీ డిక్లరేషన్‌ను అమలు చేయటంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. ఓట్ల కోసం దొంగ హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ఒక్క బీసీ డిక్లరేషన్ హామీ అయినా అమలు చేసిందా? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో కులగణన పూర్తయిన తరువాత, బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించాలని, ఆ తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. తాము కులగణనను సంపూర్ణంగా స్వాగతిస్తున్నామని చెప్పారు. 42% రిజర్వేషన్లు అమలు చేయాలని ఇంటింటి సర్వేకు వచ్చే అధికారులను, ప్రజాప్రతినిధులను నిలదీయాలని పిలుపునిచ్చారు. మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో తెలంగాణ రైతులకు పంటపై బోనస్ రూ.500లు ఇస్తున్నామని రేవంత్‌రెడ్డి అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. ఒక్క బీసీకైనా వడ్డీ లేని రూ.10లక్షల రుణం ఇచ్చారా? అని ప్రశ్నించారు. ఐదేళ్లలో బీసీల సంక్షేమం కోసం ఏటా రూ.20వేల కోట్ల చొప్పున ఐదేళ్లలో లక్ష కోట్లు కేటాయిస్తామని ప్రకటించిన కాంగ్రెస్.. తొలి ఏడాది బడ్జెట్‌లో కేవలం రూ.8వేల కోట్లే ప్రకటించిందని, అవికూడా ఇప్పటివరకు విడుదల చేయలేదని విమర్శించారు. బీసీ వెల్ఫేర్‌తో పాటు ఎంబీసీలకు మరో మంత్రిత్వశాఖను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని, తన క్యాబినెట్‌లో 18మంది మంత్రులను భర్తీ చేసుకునే చేతకాని సీఎం రేవంత్‌రెడ్డి అని, కొత్త మంత్రిత్వశాఖను ఏర్పాటు చేస్తా.. అంటే ఎవరు నమ్ముతారని కేటీఆర్ ప్రశ్నించారు.

# తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సహా 4 రాష్ట్రాల్లో స్లీపర్ సెల్స్

**హైదరాబాద్ :** పేర్లు మారతాయి..కానీ ఆ ఉగ్రమూకల లక్ష్యం ఒక్కటే. భారత్‌లో విధ్వంసాలు సృష్టిస్తూ దేశాన్ని అన్ని విధాలుగా అస్థిరపర్చడమే ఆ ఉగ్రసంస్థల ఉమ్మడి ఎజెండా. నేరుగా సరిహద్దుల్లో భారత్‌తో తలపడలేని పాకిస్తాన్ వంటి శత్రు దేశాలు భారత్‌లోనే ఉగ్రవాద భావజాలాన్ని పెంచి పోషిస్తూ.. వారికి అవసరమైన ఆయుధాలు, పేలుడు పదార్థాలు, ఇతర సాంకేతిక, ఆర్థిక సహాయం అందజేస్తున్నాయి. ఈ క్రమంలో లష్కర్-ఏ-తోయిబా, హిజ్బుల్ ముజాహిదీన్, జైష్-ఏ- మహ్మద్, ఇండియన్ ముజాహిదీన్.. ఇలా ఎన్నో ఇస్లామిక్ ఉగ్రవాద సంస్థలు భారత్‌లో విధ్వంసాలకు ప్రయత్నించాయి. స్థానికంగా ఉన్నకొందరు యువకులనే మానవ వనరులుగా మార్చుకుని, ఉగ్రవాదం నూరిపోసి విధ్వంసాలు సైతం సృష్టించాయి. ముంబై మారణహోమం, హైదరాబాద్ గోకుల్ చాట్ పేలుడు? ఇలా దేశవ్యాప్తంగా అనేక నగరాలపై ఉగ్రవాద రక్తపు మరకలు ఉన్నాయి. అయితే గత దశాబ్దకాలంగా భారత ప్రభుత్వం ఉగ్రవాదంపై అనుసరిస్తున్న కఠిన వైఖరి కారణంగా ఈ తరహా విద్రోహ చర్యల్ని నిఘా సంస్థలు, భద్రతా బలగాలు ముందుగానే పసిగట్టి అడ్డుకుంటున్నాయి. పాకిస్తాన్ ప్రేరేపిత సీమాంతర ఇస్లామిక్ ఉగ్రవాద సంస్థలు ముస్లిం జనాభా ఎక్కువగా ఉన్న కాశ్మీర్‌లో కేవలం భద్రతా బలగాలను, పర్యాటకులను లక్ష్యంగా చేసుకుని దాడులకు చేస్తుంటాయి. కాశ్మీర్ వెలుపల సామాన్య పౌరులే లక్ష్యంగా భారీ ప్రాణనష్టం సృష్టించేందుకు విధ్వంస రచన చేస్తుంటాయి. ఈ తరహా దుశ్చర్యలను నిఘా సంస్థలు, దర్యాప్తు సంస్థలు, భద్రతా బలగాలు ముందుగానే పసిగడితే భారీ విధ్వంసాలను అడ్డుకోవచ్చు. ఇప్పుడు తాజాగా అలాంటి ఉదంతమే దేశంలో చోటుచేసుకుంది. హిజ్బ్-ఉత్-తాహిర్ (ఉటీ) పేరుతో భారత్‌లో ఉగ్రవాద కార్యకలాపాలను చాపకింద నీరులా విస్తరిస్తున్నట్టు నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ (ఔఎం) గుర్తించింది. ఈ మేరకు దేశవ్యాప్తంగా పోలీస్, భద్రతా సంస్థలను అప్రమత్తం చేసింది.దేశంలో పెరుగుతున్న ఉగ్రవాద సంస్థ హిజ్బ్-ఉత్-తహ్రీర్ (ఉటీ) నెట్‌వర్క్‌పై జాతీయ దర్యాప్తు సంస్థ (ఔఎం) అప్రమత్తమైంది. ఇస్లామిక్ స్టేట్ (ఎిఎి) ఉగ్రవాద సంస్థ తర్వాత భారత్‌కు ఈ ఉగ్రవాద సంస్థ అతిపెద్ద ముప్పుగా మారుతోందని ఆందోళన వ్యక్తం చేసింది. ఇటీవల జరిగిన రెండు రోజుల ఉగ్రవాద వ్యతిరేక సదస్సులో ఈ సంస్థ దేశానికి పెద్ద ముప్పుగా పరిణమిస్తోందని ఔఎం అభిప్రాయపడింది. దేశంలో ముఖ్యంగా దక్షిణాదిన ఉన్న తెలంగాణ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌తో పాటు మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో హిజ్బ్-ఉత్-తహ్రీర్ సంస్థకు స్లీపర్ సెల్స్ ఉన్నట్లు కేంద్ర ఏజెన్సీ అనుమానిస్తోంది. ఈ సంస్థ బంగ్లాదేశ్‌లోనూ చురుగ్గా కార్యాకలాపాలు సాగిస్తోంది. ఇటీవలనే కేంద్ర ప్రభుత్వం ఈ సంస్థను ఉగ్రవాద సంస్థగా ప్రకటించి నిషేధించింది. ఈ సంస్థ అనేక ఉగ్రవాద కార్యకలాపాలలో పాల్గొంటున్నదని, అమాయక యువతను ఉగ్రవాద సంస్థల్లో చేరేలా ప్రేరేపించడం, ఉగ్రవాద కార్యకలాపాలకు నిధులు సమీకరించడం వంటి కార్యాకలాపాలకు పాల్పడుతోందని కేంద్ర హోం మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ సంస్థ జాతీయ భద్రతకు, దేశ సార్వభౌమత్వానికి తీవ్రమైన ముప్పుగా పేర్కొంది. జిహాద్, ఉగ్రవాద కార్యకలాపాల ద్వారా ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికైన ప్రభుత్వాలను కూలదోయడం ద్వారా భారతదేశంతో సహా ప్రపంచవ్యాప్తంగా ఇస్లామిక్ దేశాలను స్థాపించడమే హిజ్బ్-ఉత్-తాహిర్ (ఉటీ) ఉగ్రవాద సంస్థ లక్ష్యం అని కేంద్ర ప్రభుత్వం చెబుతోంది. ప్రజాస్వామ్య వ్యవస్థకు, దేశ అంతర్గత భద్రతకు తీవ్ర ముప్పుగా పరిణమిస్తోందని వెల్లడించింది. ఇందులో భారతీయ పౌరులను మతం పేరుతో ఆకట్టుకుంటూ మైండ్ వాష్ చేసి ఉగ్రవాదులుగా మార్చుతోంది. ఇందుకోసం సామాజిక మాధ్యమాలను విస్తృతంగా ఉపయోగించుకుం టోందని ఎన్ఐఏ దర్యాప్తులో తేలింది. ఈ సంస్థతో సంబంధం ఉన్న పలువురు అనుమానిత ఉగ్రవాదులను ఎన్ఐఏ అరెస్టు చేసింది. హిజ్బ్-ఉత్-తహ్రీర్ ప్రధాన కార్యాలయం లెబనాన్‌లో ఉంది. భారతదేశాన్ని ఇస్లామిక్ దేశంగా మార్చడం కోసం పనిచేస్తోంది. తాజాగా ఈ సంస్థతో సంబంధం ఉన్న 17 మంది అనుమానిత ఉగ్రవాదులపై ఎన్ఐఏ ఛార్జ్ షీట్ కూడా దాఖలు చేసింది.

# వికారాబాద్ ఫార్మాసిటీ ఘటనపై హరీష్ రావు ఫైర్

**హైదరాబాద్, నవంబర్ 11:** వికారాబాద్ జిల్లా ఫార్మాసిటీ ఘటనపై మాజీ మంత్రి హరీష్ రావు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. గరీబీ హటావో అని ఇందిరా గాంధీ గారు పిలుపునిస్తే.. ఫార్మా సిటీ పేరుతో పచ్చని పంట పొలాల నుంచి కిసాన్ హటావో అని పిలుపునిస్తున్నారు రేవంత్ రెడ్డి అని విరుచుకుపడ్డారు. రేవంత్ పాలన పిచ్చోడి చేతిలో రాయిలా తయారైందన్నారు. ఆ రాయి ఈరోజు ముఖ్యమంత్రి సొంత జిల్లా అయిన వికారాబాద్ రైతన్నల నెత్తిన పడిందన్నారు. అందుకే రైతులు రేవంత్ మీద ఉన్న కోపాన్ని జిల్లా కలెక్టర్, ప్రభుత్వ అధికారుల మీద చూపుతున్నారని తెలిపారు. రేవంత్ చేస్తున్న అసమర్థ పాలనకు ఐఏఎస్ లు, ప్రభుత్వ అధికారులు ప్రజాగ్రహానికి గురవుతున్నారని తెలిపారు. ఫార్మా సిటీ కోసం కేసీఆర్ హైదరాబాద్‌కు దగ్గరగా కాలుష్యం లేకుండా జీరో వ్యర్థాలతో 15 వేల ఎకరాలు సేకరించి సిద్ధం చేసినట్లు తెలిపారు. పర్యావరణం, అటవీ సహా అన్ని రకాల అనుమతులు వచ్చిన దాన్ని పక్కన బెట్టి పచ్చటి పొలాల్లో ఫార్మా చిచ్చు బెడుతున్నారంటూ మండిపడ్డారు. జహీరాబాద్ న్యాల్కల్ మండలంలోనూ దాదాపు ఇదే పరిస్థితి ఉందన్నారు.



ఫార్మాసిటీ కోసం సేకరించిన భూమిని తన రియల్ ఎస్టేట్ దందా కోసం వినియోగించే కుట్రతో ఈ సమస్య మొదలైందన్నారు. "నీ మీద, నీ పాలన మీద తిరగబడని వర్గం ఏదైనా ఉందా రేవంత్ రెడ్డి.. ఇప్పటికైనా పిచ్చి పనులు మాని పరిపాలన మీద దృష్టి పెట్టాలని, పచ్చని పొలాల్లో ఫార్మా కంపెనీ ఏర్పాటు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి" అని హరీష్ రావు డిమాండ్ చేశారు. వికారాబాద్ జిల్లా లగ్గిచర్లలో ఫార్మా విలేజ్‌పై అభిప్రాయ సేకరణ తీవ్ర ఉద్రిక్తంగా మారింది. కలెక్టర్ ప్రతీక్ జైన్‌పై మహిళా రైతు చేయిచేసుకుంది. వెనుక నుంచి కలెక్టర్ భుజంపై కొట్టడం కలకలం రేపింది. ఫార్మా విలేజ్‌కు వ్యతిరేకంగా రైతులు ఆందోళనకు దిగారు. కలెక్టర్ అధికారుల కార్లపై రాళ్లు రువ్వారు. రైతుల దాడిలో మూడు వాహనాలు ధ్వంసమయ్యాయి.

## ఆర్టీసీ ప్రయాణికులకు శుభవార్త..

-మొదటిపేజీ తరువాయి

పాస్ కలిగిన ప్రయాణికులు ఈ రాయితీని పొందే అవకాశం ఉంటుంది. వచ్చే ఏడాది జనవరి 31వ తేదీ వరకు 10 శాతం రాయితీ అమల్లో ఉండనుంది.

అయితే హైదరాబాద్ నగరంలో సుమారు 70 వేల వరకు మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్ పాసులు ఉన్నాయి. ఈ బస్ పాసులు కలిగిన ఉన్నవారు వీకెండ్‌లో సొంతూళ్లకు వెళ్తున్నారు. ఈ క్రమంలో ఆ పాసులు కలిగి ఉన్న వారి సౌకర్యార్థం ఏసీ సర్వీసుల్లో 10 శాతం రాయితీని ఆర్టీసీ యాజమాన్యం ప్రకటించింది. సంస్థ అధికారిక వెబ్‌సైట్ లో ముందస్తు రిజర్వేషన్ చేసుకుని కూడా రాయితీ పొందొచ్చు. జనరల్ బస్‌పాస్ దారులు 10 శాతం డిస్కౌంట్ సదుపాయాన్ని వినియోగించుకోవాలని కోరుతున్నాం అని ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ తన ఎక్స్ ఖాతాలో పోస్టు చేశారు.

## మీ పని అయిపోయింది

-మొదటిపేజీ తరువాయి

అందజేసిన అనంతరం సీఎం మాట్లాడారు.సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రాన్ని నిరుద్యోగ యువత, ఉద్యోగాలను సాధించుకోవాలన్న లక్ష్యంతో సాధించుకున్నారన్నారు. కానీ గత ప్రభుత్వం నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన కల్పించే విషయంలో పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరించి, వారి గురించి ఆలోచించిన పరిస్థితి లేదన్నారు.దీనితో తాను ఎన్నికల సమయంలో మిమ్మల్ని నమ్మించిన వారి ఉద్యోగాలు ఊడగొట్టండి.. మీకు ఉద్యోగాలు వస్తాయని హామీ ఇచ్చానని, అధికారంలోకి వచ్చిన మరుక్షణం 10 నెలల్లో 50 వేల ఉద్యోగాలు అందించినట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. గ్రూప్-1 పరీక్షను తెలంగాణలో 12 ఏళ్లుగా నిర్వహించలేదని, తమ ప్రభుత్వం వచ్చిన అనంతరం 563 ఉద్యోగాలకు నోటిఫికేషన్ ప్రకటించి ఎన్ని కష్టాలు ఎదురైనా చిట్టచివరకు పరీక్షలను విజయవంతంగా నిర్వహించామన్నారు.ఇక మాజీ సీఎం కేసీఆర్ లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి సెటైరికల్ కామెంట్స్ చేశారు. బడికి ఎగ్గొట్టే వారిని చూసి ఉంటామని, కానీ నేడు ప్రజలు ఇచ్చిన బాధ్యతను కూడా మరిచి అసెంబ్లీకి రాని వారిని తెలంగాణ రాష్ట్రంలో చూస్తున్నామన్నారు. అసెంబ్లీకి రావాలని తాము పదేపదే కోరాల్సిన పరిస్థితి ఏర్పడిందని, తెలంగాణ సమాజం గత పాలకులను ఎప్పుడో మరిచిపోయిందంటూ విమర్శించారు.కొంతమంది దీపావళి పండుగ రోజు చిచ్చుబుడ్లకు బదులుగా, సారా బుడ్లతో దీపావళి పండుగను జరుపుకుంటున్నారని, ఇటువంటి వారిని సామాజిక బహిష్కరణ చేయాలన్నారు. కేసీఆర్ వాస్తు కోసం సచివాలయం, ప్రగతి భవన్ కట్టుకుండు కానీ.. రెసిడెన్షియల్ స్కూల్స్ ఒక్కటి కూడా నిర్మించలేదన్నారు. తెలంగాణ రాష్ట్రానికి ఇటువంటి వారు ఆదర్శమా అంటూ ప్రశ్నించారు.తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణాలు అర్పించిన శ్రీకాంత్ ఆచారి ఇషాంత్ రెడ్డి వారిని ఆదర్శంగా తీసుకోవాలా లేదా అన్నది తెలంగాణ సమాజం ఆలోచించాలన్నారు. పక్క రాష్ట్రాల నుండి వస్తున్న గంజాయి రవాణాను అడ్డుకోవడంలో రవాణా శాఖ కీలకపాత్ర పోషించిందని, నూతన ఉద్యోగాలకు ఎంపికైన వారు తమ విధి నిర్వహణలో, మంచి పేరు ప్రఖ్యాతులు సాధించాలన్నారు.

## బీజేపీకి బీఆర్ఎస్ బీ టీమ్

-మొదటిపేజీ తరువాయి

బీజేపీ తో అంటకాగుతోందని విమర్శించారు. మహారాష్ట్ర ఎన్నికల షెడ్యూల్ వచ్చిన నాటి నుంచి పక్కా ప్రణాళికతో బీఆర్ఎస్ విష ప్రచారం చేస్తుందని, పదేపదే తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజా ప్రభుత్వంపై విషం చిమ్ముతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.మహిళల ఉచిత ప్రయాణ పథకంపై బీఆర్ఎస్



నాయకులు దుష్ప్రచారం చేస్తున్నారని, కానీ.. ప్రజా ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం కారణంగా అత్యవసర సమయాల్లో చేతిలో రూపాయి లేకున్నా మహిళలు ఉచిత ప్రయాణాలు చేయగలుగుతున్నారని వివరించారు. ప్రజా సంక్షేమాన్ని జీర్ణించుకోలేక ఆటో డ్రైవర్లను ఉసిగొల్పుతున్నారన్న మంత్రి సీతక్క.. ఓలా, ఉబర్ క్యాబ్లు, బైక్లు తెచ్చినప్పుడు ఆటో డ్రైవర్లు గుర్తుకు రాలేదా? అని ప్రశ్నించారు.రుణమాఫీ చేస్తామని ప్రకటించి, ప్రజల్ని మోసం చేసిన బీఆర్ఎస్ పార్టీ.. ఇప్పుడు రైతులపై లేని ప్రేమ కురిపిస్తుండడం విడ్డూరంగా ఉందని అన్నారు. కేసీఆర్ హయాంలో 20 లక్షల మంది రైతులకు రుణమాఫీ చేయలేదని, వారు విడుదల చేసిన డబ్బులు.. రైతులకు బ్యాంకు వడ్డీల? చెల్లించేందుకు సైతం సరిపోలేదని అన్నారు.

## ఇది ప్రజాపాలన కాదు..
## ప్రజలు తిరగబడుతున్న పాలన.. కేటీఆర్ ట్వీట్



**హైదరాబాద్ :** వికారాబాద్ జిల్లాలో ఫార్మా సిటీకి వ్యతిరేకంగా ప్రభుత్వ అధికారులపై ప్రజలు తిరగబడ్డ ఘటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. వికారాబాద్ జిల్లా కలెక్టర్‌తో పాటు ఇతర అధికారులపై రైతులు, మహిళలు కర్రలు, రాళ్లతో దాడికి పాల్పడిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా కేటీఆర్ స్పందిస్తూ.. ఇది ప్రజా పాలన కాదు.. ప్రజలు తిరగబడుతున్న పాలన.. ఏడాదిలోనే ఎదురీదుతున్న పాలన అని పేర్కొన్నారు. ఆంక్షలు పెట్టి.. ప్రజాకాంక్షలను తొక్కేస్తామంటే తెలంగాణ నేల ఊరుకోదు.. తిరగబడుతుంది.. తరిమికొడుతుంది.. తస్మాత్ జాగ్రత్త అని కేటీఆర్ హెచ్చరించారు. ఫార్మా రైతులకు న్యాయం చేస్తామని కల్లిబొల్లి కబుర్లు చెప్పినోళ్లు.. సెక్యూరిటీ లేకుండా నీ సొంత జిల్లా దుద్యాల మండలంకు వచ్చే దమ్ముందా? అని రేవంత్ రెడ్డికి కేటీఆర్ సవాల్ విసిరారు. మీ మోసాలకు అధికారులను ఎందుకు బలిపశువులు చేస్తారు? అని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. జై తెలంగాణ..జై జై తెలంగాణ!! అని కేటీఆర్ తన ట్వీట్ చివర్లో రాసుకొచ్చారు.

## సర్వేలో అడుగుతున్న ప్రశ్నలకు జనం భయపడుతున్నారు : ఎమ్మెల్యే తలసాని

**హైదరాబాద్ :** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కుల గణన సర్వే(%ఝుర్వ ఒబతీజవఎ%) తీవ్ర విమర్శలు ఎదుర్కొంటోందని, ప్రభుత్వం కూడా అబాసు పాలవుతుందని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ (%మీూూ ఖశ్రీఖయఖఅఅ%)విమర్శించారు. సోమవారం ఆయన బన్సీలాల్ పేట డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కులాల వారీగా జనాభాను గుర్తించేందుకు చేపట్టిన కుల గణన సర్వేకు 75 అంశాలతో కూడిన ప్రొఫార్మా ఎందుకని ప్రశ్నించారు. సర్వే కోసం వెళ్లే ఎన్యుమరేటర్లు సైతం ప్రజల నుంచి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని గుర్తు చేశారు. సర్వేలో అడుగుతున్న వివరాలను చూసి ప్రజలు అవాక్కు అవుతున్నారని చెప్పారు. ఈ సర్వే వల్ల ఎలాంటి ఉపయోగం ఉండబోదని, కేవలం కాలయాపన, ప్రజలను మభ్య పెట్టేందుకే సర్వే చేపట్టినట్లు ఉందని విమర్శించారు. పొంతనలేని సమాచారం అడుగుతుండటం పట్ల ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ సర్వేను వ్యతిరేకిస్తున్నారని వివరించారు. నాడు కేసీఆర్ ఆధ్వర్యంలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఒక్క రోజులోనే సమగ్ర కుటుంబ సర్వేను నిర్వహించిన విషయాన్ని గుర్తు చేశారు. సర్వే పూర్తి కాకుండా, బీసీ రిజర్వేషన్‌లు తేల్చకుండా సర్పంచ్ ఎన్నికలపై ఎలా ప్రకటన చేస్తారని ప్రశ్నించారు.


# సంపాదకీయం

## స్వార్థమే పరమార్థం... కుటుంబ వ్యవస్థ అస్తవ్యస్తం

కుటుంబం అనగా ఒకే గృహంలో నివసించే కొంత మంది మానవుల సమూహం. వీరు సాధారణంగా పుట్టుకతో లేదా వివాహముతో సంబంధమున్నవారు. సమాజంలో వివిధ మతపరమైన వివాహ చట్టాలు కుటుంబ వ్యవస్థను గుర్తించాయి. "రక్త సంబంధము, సహచరత్వము, ఒకే నివాసం అంశాల విషయంలో కుటుంబ నైతిక, సామాజిక సూత్రాలు కుటుంబ సమైక్యత, సంఘటితం గురించి ప్రజలందరికీ అవగాహన కలిగించడం, జాతీయ అంతర్జా తీయ స్థాయిలో సుస్థిర కుటుంబాలకు దోహదం చేయడం, నైపుణ్యాన్నీ, అనుభవాలను, సామాజిక విలువలను పరస్పరం పంచుకుంటూ కుటుంబ సమస్యల విషయంలో సరైన సమాచారాన్ని, సహకారాన్ని అందించడం, కుటుంబాలలో నెలకొన్న విభేదాలను తొలగించి ఆయా కుటుంబాలలో సుఖశాంతులు నెలకొల్పడం వంటి లక్ష్యాలతో నవంబర్ 12ను జాతీయ కుటుంబ సౌహార్ద్ర దినోత్సవంగా జరుపు కుంటారు. భారతీయ సంస్కృతికి, సంప్రదాయాలకు, నాగరికత పురోగతికి మూలమైనది ఉమ్మడి కుటుంబ వ్యవస్థ. నాగరికత విస్తరణకు పూర్వమే మనదేశంలో ఉమ్మడి కుటుంబ వ్యవస్థ ఉందని వివిధ గ్రంథాలలో పొందు పరచబడి ఉంది. నాగరి ప్రపంచంలోనూ మన దేశంలో ఉమ్మడి కుటుంబ వ్యవస్థ మూడుపువ్వులు ఆరు కాయలుగా వర్థిల్లింది. ప్రాచీన కాలం నుండి ఉమ్మడి కుటుంబాలు సిరి సంపదలతో తూల తూగాయ నడంలో సందేహం లేదు. ఒక కుటుంబంలో తాత మొదలు వారి పిల్లలు వారి పిల్లలు ఇలా మూడు నుంచి నాలుగు తరాలు ఉమ్మడి అనే గొడుగు కింద ఒదిగి పోయేవి. ఇంటి లోని పెద్దకు అందరూ గౌరవం ఇవ్వాల్సిందే. ఆయన మాటే వేదవాక్కు. అందరిదీ ఉమ్మడి వ్యవసాయమే. సమష్టి సంపదనే, సమష్టి భోజనాలే ఉండే వంటే ఆత్మీయత అనురాగం, ఉట్టి పడేలా చేసేవి. తల్లిదండ్రులు, అత్త మామలు, అక్క చెల్లెళ్లు, అన్నదమ్ములు, బావా మరదళ్లు, బంధు మిత్రులు, తాతలు, బామ్మలు, మనవలు, మనవ రాండ్రతో కళకళలాడే ఉమ్మడి కుటుంబాలు సిరి సంపదల నిలయాలు. పిల్లలు చిన్న వయస్సులో ఉన్నపుడు తల్లిదండ్రుల చెంతనే ఉంటారు. వారు పెద్దవారై పెళ్ళిళ్ళు అయిపోతే ఎవరి కుటుంబాలు వారివే. అంటే ఒక కుటుంబం నుంచి మరిన్ని కుటుంబాలు ఉదయిస్తాయి. ఒక కుటుంబం మరెన్ని కుటుంబాలను సృష్టించినప్పటికీ వంశవృక్షపు వేళ్ల మూలాలు మాత్రం మొదటి కుటుంబంను అల్లుకునే ఉంటాయి. అందుకే సంవత్సరంలో ఒక రోజైనా అందరూ కలుసు కోవాలని సరదాగా గడపాలని కోరుకోవడం అత్యంత సహజం. ఆధునిక యుగంలో ఒకే ఇంట్లో ఉన్నప్పటికీ ఒకరినొకరు పలుక రించుకునే సమయం చిక్కని కుటుంబాలు ఎన్నో. విదేశీ పాలకుల పాలనలో ఉమ్మడి కుటుంబాలుగా చెలామణి అయిన ఎన్నో కుటుంబాలు నవనాగరిక ప్రపంచంలో విచ్ఛిన్న మయ్యాయి. ఆధునికత పెరగడం, నాగరికత పురోభివృద్ధి, శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం వెరసి ఉమ్మడి వ్యవస్థ మీదా తీవ్ర ప్రభావాన్ని చూపింది. నవ నాగరిక ప్రపంచంలో రెండు కుటుంబాలు కాదు కదా రెండు మనసులు కూడా కలసి జీవించ లేని పరిస్థితి నెలకొంది. ఆధునిక యుగంలో ఒకే ఇంట్లో ఉన్నప్పటికీ ఒకరినొకరు పలుకరించుకునే సమయం చిక్కని కుటుంబాలు ఎన్నో. కేవలం ఫోన్ లోనో, మొబైల్ లోనో యోగ క్షేమాలు కనుక్కునే కుటుంబాలు కూడా లేకపోలేదు. ఒకప్పుడు ఉమ్మడి కుటుంబాలకు మనదేశం పుట్టి ల్లు. ఇప్పుడు ఆ సంస్కృతి భూతద్దం పెట్టి వెతికినా దొరకదంటే అతిశయోక్తి కాదు. అనేక కుటుం బాలు వ్యక్తిగత కారణాలతో విచ్ఛిన్నం కావడం మనం రోజూ చూస్తూ ఉన్నదే. అయినప్పటికీ మన దేశంలో అనేక కుటుంబాల మధ్య కనిపించే అన్యోన్యతా భావం మరే దేశంలోనూ కనిపించదు. డబ్బు సంపాదన కోసం కనీసం భార్యభర్తలు కూడా ఒక చోట కూర్చుని ఒకరినొకరు పలక రించుకునే సమయం చిక్కడం లేదంటే కుటుంబాలు ఎంతగా విచ్ఛిన్న మయ్యాయో అర్థం చేసు కోవచ్చు. ఉమ్మడి కుటుంబాలలో కలిసి మెలిసి మనగలిగే మనస్తత్వాలు లోపించి పెళ్లయిన మరు నాడే వేరు కాపురాలు పెట్టుకుని జంటలుగా ఒంటరై పోతున్నారు. దీంతో సలహాలిచ్చే పెద్ద దిక్కులు లేకపోవడం, ఆపదలో ఆదుకునే ఆత్మీ యులు దూరం కావడం, కనీసం మనసు లోని బాధలను పంచుకునే బంధువులు కరువవ్వడం నేటి సమాజంలో మనకు నిత్యం కనిపించే దృశ్యం. కుటుంబ దౌర్జన్యం చట్టం 498-ఎను దుర్వినియోగం చేయడం ద్వారా కొందరు భార్యలు, భర్తలతో పాటు వారి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులపై తప్పుడు కేసులు బనాయించి వారిని వేధింపులకు గురి చేస్తున్నారు. బోగస్ వరకట్న కేసులు బనాయించడం ద్వారా దేశవ్యాప్తంగా 57 వేల మంది పురుషులు ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఈ పరిస్థితి ఇదే విధంగా కొనసాగితే పురుషులు వివాహం చేసుకోవడానికి వెనుకంజ వేసే పరిస్థితి వస్తుంది. భార్యాభర్తల మధ్య చోటు చేసుకున్న విభేదాలు న్యాయస్థానం వెలుపలనే పరిష్కరించు కోవడం సముచితంగా ఉంటుందని నవంబరు 12 ను జాతీయ కుటుంబ సౌహార్ద్ర దినోత్సవంగా జరుపు కోవాలని నిర్ణయించారు.

# వేద భారతావనిలో ప్రముఖుడు

శ్లో-వందేహం మంగళాత్మానం భాస్వంతం వేద విగ్రహమ్, యాజ్ఞవల్క్యం ముని శ్రేష్ఠం జిష్ణుం హరి హర ప్రభుమ్, శ్లో- జితేంద్రియం జితక్రోధం సదా ధ్యాన పరాయణమ్, ఆనందనిలయం వందే యోగానంద మనీశ్వరమ్, శ్లో- ఏవం ద్వాదశ నామాని త్రికాలే యః పఠే న్నరఃబీ యోగీశ్వర ప్రసాదేన విద్యావాన్ ధనవాన్ భవేత్...యాజ్ఞవల్క్య మహర్షి ప్రాచీన వేద భారతావనిలో ప్రముఖుడు. ఉపనిషత్తుల్లో ముఖ్యంగా కనిపించే యాజ్ఞ వల్క్యుడు శతపథ బ్రాహ్మణం (బృహదారణ్య కోపనిషత్తు సహా), యాజ్ఞవల్క్య సంహిత, యాజ్ఞవల్క్య స్మృతి రచించాడు. పూర్వం కురుపాంచాల దేశంలో గంగానదీ తీరాన చమత్కార పురం అనే నగరంలో ఉండే యజ్ఞవల్క్యుడు అనే మహర్షి, ఆయన భార్య సునంద లకు జన్మించినవాడే యాజ్ఞ వల్క్యుడు. యాజ్ఞవల్క్యుడు భాష్కలుడి దగ్గర రుగ్వేదాన్ని, జైమిని మహర్షి దగ్గర సామవేదాన్ని, అరుణి దగ్గర అథర్వణ వేదాన్ని నేర్చుకున్నాడు. వైశంపాయన మహర్షి దగ్గర యజుర్వేదాన్ని నేర్చుకున్నాడు. అయితే యాజ్ఞవల్క్యుడికి అహంకారం, విద్యామదం లాంటివి కలిగాయి. ఆ విషయాన్ని గురువు గ్రహించాడు. యాజ్ఞవల్క్యు డిలో నానాటికీ విద్యామదం అధికం అయింది. అది ఆత్మాభిమానమని యాజ్ఞవల్క్యుడు అనుకున్నాడు. ఓ రోజున వైశంపాయనుడు తన మేనల్లుడు అధర్మమార్గంలో సంచరిస్తు న్నాడని తెలుసుకొని కోపం పట్టలేక కాలితో అతడిని తన్నాడు. బ్రాహ్మణుడిని కాలితో తన్నటం బ్రహ్మహత్యతో సమానమని ధర్మశాస్త్రాలు చెప్పిన విషయాన్ని వైశంపాయనుడు కోపం చల్లారిన తర్వాత గుర్తుకు తెచ్చుకున్నాడు. ఇక ఆ పాపాన్ని ఎవరు పోగొడతారా అని మదన పడసాగాడు. ఆ విషయాన్ని గమనించిన యాజ్ఞవల్క్యుడు గురువు దగ్గరగా వెళ్ళి ఆ పాపాన్ని పోగొట్టడం తనవల్ల తప్ప మరెవరివల్లా కాదని గర్వంగా అన్నాడు. తనపాపం పోవటం అటుంచి అంతటి కష్టకాలంలోను శిష్యుడు అంత గర్వంగా మాట్లాడటం గురువుకు కోపం తెప్పించింది. ఇక తాను ఎలాంటి విద్యలు అతడికి నేర్పబోనని, అప్పటిదాకా నేర్పిన వాటి నన్నింటినీ కక్కి (ఏవీ గుర్తుంచు కోకుండా మరిచిపోయి) వెళ్ళిపొమ్మని అన్నాడు. గురు ద్రోహానికి అదే తగిన శిక్ష అని అన్నాడు. అయితే అప్పటికి యాజ్ఞవల్క్యుడు తాను ఆత్మాభిమానం పేరున గర్వభావాన్ని కలిగివున్నానని తెలుసు కొన్నాడు. క్షమిం చమని గురువును వేడుకొన్నా లాభం లేకపోయింది. అయితే




తనవంతు బాధ్యతగా యాజ్ఞవల్క్యుడు తన తపోబలంతో గురువుకు సంక్రమించిన బ్రహ్మహత్యా దోషాన్ని పోగొట్టి తాను నేర్చుకొన్న వేదాలను అక్కడే రక్తరూపంలో కక్కి వెళ్ళి పోయా డు. అయితే ఎంతో విచిత్రంగా యాజ్ఞవల్క్యుడు విసర్జించిన దాన్ని కొన్ని తిత్తిరి పక్షులు గ్రహించి, అవి తిరిగి ఆ వేదసారాన్ని పలికిన పలుకులే తైత్తిరీయోపనిషత్తుగా ప్రసిద్ధికె క్కాయి. గురువు దగ్గర నేర్చుకున్నదంతా అక్కడే వదిలివేసిన యాజ్ఞ వల్క్యుడు ఆత్మస్థైర్యంతో సూర్య భగవానుడిని ఆరాధించి ఆయన కరుణకు పాత్రుడై శుక్ల యజు ర్వేదాన్ని నేర్చుకున్నాడు. తర్వాత సరస్వతీదేవిని ఉపాసించి సమస్త విద్యలూ అభ్యసించాడు. ఉత్తమోత్తమ విద్యాధిపతిగా యాజ్ఞవల్క్యుడు పేరుతెచ్చు కున్నాడు. కణ్వుడు లాంటి ఉత్తమ శిష్యులు ఆయనదగ్గర శిక్షణ పొందాడు. ఒకసారి జనకుడు యాగం చేస్తూ మహర్షులందరినీ ఆహ్వానించాడు. యాజ్ఞవల్క్యుడికి ఆహ్వానం వెళ్ళింది. అలా మహర్షు లందరూ రాగానే జనకుడు మీలో ఎవరు గొప్ప విద్యా వంతులైతే వారొచ్చి ఇక్కడున్న ధనరాశులను తీసుకు వెళ్ళవచ్చు అని అన్నాడు. రుషు లంతా ఒకరిముఖాలు ఒకరు చూసుకొని తామందుకు అర్హులం కామను కొంటూ ఊరకనే కూర్చున్నారు. యాజ్ఞవల్క్యుడు మాత్రం లేచి తన శిష్యులను పిలిచి ఆ ధనరాశులను తన ఇంటికి తీసుకు వెళ్ళమని ఆజ్ఞాపించాడు. యాజ్ఞవల్క్యుడి ధైర్యాన్ని చూసిన తర్వాత అతడితో శాస్త్ర విషయాల్లో పోటీకి దిగి యాజ్ఞ వల్క్యుడిని అనర్హుడిగా నిరూ పించేందుకు చేసిన ప్రయత్నం ఫలించక పోవడంతో జనకుడు ఆ రుషిని గొప్పగా పూజించి సత్కరిం చాడు. జనకునికి ఆయన అనేక ఆధ్యాత్మిక విషయాలను వివరించి చెప్పాడు. ఓ రోజున విశ్వావసుడు అనే గంధర్వుడు యాజ్ఞవల్క్యుడి వద్దకు వచ్చి, తత్వాన్ని ఉపదేశించమని కోరి ఎంతో నేర్చుకొని యాజ్ఞవల్క్య డంతటి గొప్పవాడు మరొకడు లేడని ఆ మహర్షికి ప్రదక్షిణ నమస్కారాలు చేసి వెళ్ళి పోయాడు. అనంతరకాలంలో ఆ రుషి గృహస్థాశ్రమాన్ని స్వీకరించాడు. ఆ రోజుల్లో కతుడు అనే ఒక రుషి ఉండేవాడు. ఆయనకు కాత్యాయని అనే పేరున్న కూతురుండేది. ఆమెను యాజ్ఞవల్క్యుడి కిచ్చి పెళ్ళిచేశారు పెద్దలు. అయితే మిత్రుడు అనే పేరున్న ఒక బ్రాహ్మణుడి కుమార్తె, పండితురాలైన గార్గి అనే ఆమె శిష్యురాలు అయిన మైత్రేయి యాజ్ఞవల్క్యుడిని వివాహ మాడాలని పట్టుబట్టింది. అప్పటికే అతడికి కాత్యాయనితో వివాహం కావటంతో పెద్దలకు ఏంచేయాలో అర్థంకాలేదు. గార్గి ఈ సమస్యకు సమాధానాన్ని వెతికింది. మైత్రేయిని కాత్యాయనికి పరిచయంచేసి ఆ ఇద్దరూ ఎంతో స్నేహంగా ఉండేలా చేసింది. కాత్యాయని, మైత్రేయి ఒకరిని విడిచి మరొకరు ఉండలేని స్థితికి వచ్చారు. అప్పుడు గార్గి అసలు విషయాన్ని కాత్యాయనికి చెప్పింది. కాత్యాయని కూడా మైత్రేయి కోరికను మన్నించి యాజ్ఞ వల్క్యుడితో వివాహాన్ని జరిపించింది. అలా యాజ్ఞ వల్క్యుడికి ఇద్దరు భార్యల య్యారు. రుషులంతా యాజ్ఞ వల్క్యుడి లోని విద్యా వైభవాన్ని, యోగ ప్రాభవాన్ని గుర్తించి మాఘశుద్ధ పూర్ణిమ నాడు యోగీంద్ర పట్టాభిషేకం చేశారు. అతను ఋషులకు తెలియజేసిన విషయాలే యోగశాస్త్రమని యోగ యాజ్ఞవల్క్య మనీ ప్రసిద్ధికెక్కాయి. యాజ్ఞవల్క్యుడు భార్యలకు తత్వమునుపదేశించి సన్యసిం చాడు. ఆయన పేర ఒక స్మృతి ఉంది.

# ఎన్నదగిన వార్తా చదువరి ఏడిద గోపాలరావు

ఏడిద గోపాలరావు. అలనాటి రేడియో శ్రోతలకు సుపరిచితమైన పేరు. నేడు ఆకాశవాణి ప్రపంచము లోని అతిపెద్ద రేడియో ప్రసార వ్యవస్థలలో ఒకటి. భారత ప్రభుత్వ సమాచార , ప్రసార మంత్రిత్వశాఖ అధ్వర్యములో పని చేస్తుంది. రేడియో వార్తలు నిబద్ధతకు, విశ్వసనీయతకు తొలినాళ్ళ నుండి పేరు పొందాయి. సమాచార వ్యవస్థ పటిష్ఠంగా లేని రోజుల్లో రేడియో వార్తల కోసం జనం ఆసక్తిగా ఎదిరి చూసే వారు. ఒకప్పుడు రేడియో మాత్రమే ఒక సమాచార సాధనంగా ఉన్న పాతకాలపు మరచి పోలేని రోజులలో, ప్రజలకు వార్తలు ఎప్పటికప్పుడు తెలియచేస్తూ ప్రజలలో ఒకరిగా, అందరికీ ఆత్మీయులుగా వార్తా చదువరు లు తమ తమ శైలులలో సుస్థిర స్థానం సంపాయించు కొన్నారు. ఆకాశవాణిలో వార్తా చదువరులుగా, ఎంతగానో ప్రాచుర్యం పొందిన వారిలో న్యూస్ రీడర్సుది ప్రధమ స్థానం. ఆ విధంగా తెలుగులో ఇటు ప్రాంతీయ కేంద్రాలైన విజయవాడ, హైద్రాబాదు నుండి వచ్చే ప్రాంతీయ వార్తలు, అటు హస్తిన నుండి వచ్చే జాతీయ వార్తలు ప్రజలకు కావలిసిన విశేషాలను నిర్ణీత సమయ సారిణి ప్రకారం తెలియ చెప్పేవి. ఆ రోజుల్లో ఢిల్లీ నుంచి తెలుగు వార్తలు చదివే ఒక్కొక్కరిదీ ఒక్కొక్క బాణీ. ఎవరి స్టైల్ వారిదే. ప్రముఖ సినీ నటుడు కొంగర జగ్గయ్య, కపిల, కాశీపతి, శ్రీ వాత్సవ, కొత్తపల్లి సుబ్రహ్మణ్యం, పన్యాల రంగనాధరావు, వనమాలి ప్రసాద్, జోళిపాళ మంగమ్మ, కందుకూరి సూర్యనారాయణ, తిరుమలశెట్టి ?శ్రీరాములు, అద్దంకి మన్నార్, వావిలాల రాజ్యలక్ష్మి, దుగ్గిరాల పూర్ణయ్య, ఏడిద గోపాలరావు వార్తలు చదవడంతో తెలుగువారి హృదయాలకు సన్నిహితులయ్యారు. ఇలా ఎందరో మహానుభావులు. ఎవరికి ఎవరు తీసిపోరు. వార్తలు మధ్య నుంచి విన్నా చదువు తున్నది పలానా అని చెప్ప గలిగేలా తమదయిన తరహాలో వార్తలు చదివే వాళ్ళు. ఆకాశవాణి ఢిల్లీ కేంద్రంలో తెలుగు న్యూస్ రీడర్‌గా, సేవలందించిన తెలుగు రేడియో శ్రోతలకు చిర పరిచయస్థులు ఏడిద గోపాల రావు. "ఆకాశవాణి.. వార్తలు చదువుతున్నది ఏడిద గోపాల రావు అంటూ తెలుగు శ్రోతలకు వార్తలు వినిపించిన చిరపరిచిత స్వరం ఆయనది. విభాగ అధిపతి దుగ్గిరాల పూర్ణయ్య తో పాటు, మామిళ్లపల్లి రాజ్యలక్ష్మి, జోలిపాళ్యం మంగమ్మ, కందుకూరి



సూర్యనారాయణ, అద్దంకి మన్నార్ తదితరులు ఏడిద గోపాల రావు సహచరులు. ఏడిద గోపాలరావు రంగస్థల నటుడు, దర్శకుడు, నిర్వాహకుడు, అందరితోను కలుపుగోలుగా మాట్లాడే వ్యక్తిత్వం సంతరించుకున్న స్నేహశీలి. గోపాలరావులు బాల్యం నుంచే పుట్టుకతోనే కళలు, నాటకాల పట్ల ఆసక్తితో మెండుగా ఉండేది. నాటకమే శ్వాసగా, ధ్యాసగా ఆయన నటజీవితం, తుది శ్వాస వరకు అవిరా మంగా కొనసాగింది. వాళ్ళ నాన్నగారు ఏడిద సత్తిరాజుగారు ఉద్యోగ రీత్యా విజయనగరంలో వున్నప్పుడు, చిన్నప్పుడే 'రాఘవ సాటకోత్సవాల'లో నిష్ణాతులయిన నటీనటులు ప్రదర్శించిన నాటకాలు చూసి స్ఫూర్తి పొందాడు. ఆ నాటకాల వల్ల తను కూడా నటించాలని, కళామతల్లికి సేవ చేయాలనే దృఢ నిశ్చయానికి వచ్చాడు. నాటకాల విషయంలో ఆయన తొలి గురువు అన్నయ్య సినీ నిర్మాత ఏడిద నాగేశ్వరరావు, రెండవ గురువు తెలుగు నాటకానికి ఊపిరి పోసిన పద్మభూషణ్ ఎ. ఆర్.కృష్ణ. మూడవ గురువు అనేక మంది నటులను తీర్చిదిద్దిన కె. వెంకటేశ్వరరావు. ఆ తర్వాత కాకినాడలో వాళ్ళ అన్నయ్య ప్రారంభించిన 'రాఘవ కళాసమితి'లో సభ్యుడిగా చేరి, అనేక నాటకాల్లో చేరి వైవిధ్యభరితమయిన పాత్రలు పోషించాడు. "ఇన్ స్పెక్టర్ జనరల్" "కప్పలు', 'నాటకం', 'పంజరం' మొదలయిన నాటకాల్లో పాల్గొని దర్శకత్వపు మెళకువలు నేర్చుకున్నాడు. హైదారాబాద్ లో ఉద్యోగం చేస్తూనే, ఎ. ఆర్.కృష్ణ ఆధ్వర్యంలో నట విద్యాలయంలో థియేటర్ ఆర్ట్స్ లో డిప్లమా కోసం చేరి నాటకానికి సంబంధించిన అనేక విషయాలు నేర్చుకుని తోటి విద్యార్థులతో అధ్యాపకుల సాయంతో అనేక నాటకాల్లో పాల్గొన్నాడు. అయితే ఆకాశవాణిలో న్యూస్ రీడర్ గా ఎన్నిక కావడం అతని జీవితంలో ఊహించని మలుపు. ఢిల్లీలో ఎంతోమంది ప్రముఖులతో పరిచయం ఏర్పడింది. అప్పటి ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియన్ నీలం సంజీవ రెడ్డి అభిమానాన్ని కూడా చూరగొన్న ఘనత గోపాల రావుది. అలాగే తెలుగు వాళ్ళెవరయినా రాజధాని వస్తే వాళ్ళకి నిస్వార్థంగా అతిథి మర్యాదలు చేసేవాడు. ఢిల్లీలో నాటకాలు ప్రదర్శించి తెలుగు ప్రేక్షకులికి దగ్గరయ్యాడు. చినజీయర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఢిల్లీ కేంద్రానికి గోపాలరావు కొంత కాలం బాధ్యుడిగానూ వ్యవహరించాడు. ఆకాశవాణిలో వార్తలు బాగా చదవడం వల్ల, అతని శక్తి, సామర్థ్యాలు గుర్తించి అతన్ని ఆకాశవాణి మాస్కోకి డిప్యుటేషన్ మీద బదిలి చేసారు. అక్కడ కూడా తెలుగు కార్యక్రమాలు అనేకం నిర్వహించి మంచి పేరు సంపాదించాడు. అతను సోషలిస్టు రష్యాలోని మాస్కో రేడియోలోనూ నాలుగేళ్లు పనిచేశాడు. 12 గంటలపాటు నిర్విరామంగా ఆల్ ఇండియా రేడియోలో వార్తలు చదివి లిమ్కా బుక్ ఆఫ్ రికార్డులకెక్కాడు. రేడియో వాఖ్యాతగా పదవీ విరమణ పొందిన తరువాత హైదరా బాదులో స్థిర పడ్డాడు. పదవీ విరమణ అనంతరం "సరస నవరస" అనే సాంస్కృతిక సంస్థను నెలకొల్పి వైవిధ్య భరితమైన కార్యక్రమా లను నిర్వహించాడు. 1998లో జాతీయ నాటకోత్సవాలు నిర్వహించి ఎనలేని కీర్తిని సంపాదించాడు. అతనికి గాంధీ పాత్ర వెయ్యాలనే కోరిక వుండేది. ప్రఖ్యాత నాటక రచయిత డా. డి. విజయ భాస్కర్ కు తన కోరికని తెలిపి, తన కోసం ఒక నాటిక రాయమని కోరాడు. విజయభాస్కర్ "బాపు చెప్పిన మాట" అనే నాటికను రాసివ్వగా, అందులో గోపాల రావు గాంధీ పాత్ర పోషించి తన చిరకాల కోరిక నెరవేర్చు కున్నాడు. 50 ప్రదర్శన లిచ్చారు. ఈ నాటిక ప్రదర్శనల ద్వారా "రంగస్థల గాంధీ" గా పేరు స్థిరపడి పోయింది. నటుడిగా, దర్శకుడిగా, రచయి తగా, సేవా తత్పరుడిగా, తన సహజమయిన గంభీరకంఠంతో శ్రోతల అభిమానాన్ని పొందిన వార్తా చదువరిగా, ఆనాటి శ్రోతల ప్రేక్షకుల హృదయాలలో సుస్థిర స్థానాన్ని దక్కించుకున్న ఏడిద గోపాల రావు తన 83 యేళ్ళ వయసులో 2020 నవంబర్ 12 న ఈ లోకాన్ని వదిలి వెళ్ళారు.

## మానవాళికి రక్షణ దయాగుణమే !

మానవీయ గుణాల్లో దయ, కరుణ, క్షమాగుణం లాంటివి అతి ప్రధానమైనవి. దయ చూపడం ఓ సుగుణం అని అర్థం చేసుకోవాలి. దయను పంచడం ఓ అలవాటు కాలాలి. దయకలిగిన వారిలో దైవత్వం ఉట్టిపడుతుంది. దయాగుణం కలిగిన మానవ సమాజం ప్రశాంత వాతావరణంలో సుఖశాంతులతో వర్థిల్లుతుంది. దయ పంచని వారు కఠినాత్ములుగా పరిగణించబడతారు. ఇలాంటి అతి ముఖ్యమైన మానవీయ దయాగుణం ప్రాధాన్యాన్ని ప్రపంచ మానవాళికి గుర్తు చేయడానికి, దాని శక్తిని అవగాహన పర్చడానికి 1998 నుంచి ప్రతి ఏట 13 నవంబర్ రోజున ప్రపంచవ్యాప్తంగా "ప్రపంచ దయ దినోత్సవం(వరల్డ్ కైండ్‌నెస్ డే)" నిర్వహించడం ఆనవాయితీగా మారింది. మన దైనందిన జీవితాల్లో దయాగుణానికి పెద్ద పీట వేయబడింది. సున్నిత మనస్కుల్లో దయాగుణం ఒక శాశ్వత సుందర ఆభరణంగా నిలుస్తుందని ప్రజలకు తెలియపర్చడం, సహానుభూతిని అలవాటు చేసుకోవడం, అర్థవంతంగా జీవితాన్ని గడపడం, సమన్వయ భావనలతో ఇరుగుపొరుగుకు చేయూతనివ్వడం లాంటివి దయామయులకు మాత్రమే సాధ్యమవుతా యి. దయగల వ్యక్తులు ఉదారంగా, ప్రేమగా, సదుద్దేశ్యంతో ఉంటారు. అసంకల్పితంగా పరులకు సహాయం చేయడం, నిస్వార్థంగా అవసరార్థులకు సేవలు అందించడం, సత్కార్యాలకు పూనుకోవడం లాంటి సద్గుణాలు దయామయుడిలో కనిపిస్తాయి. దయగల వ్యక్తులు ఇతరుల జీవితాల్లో నవ్వుల వెలుగులను చూడడానికి ఉత్సాహపడతారు. దయగల మహానుభావులు సమాజంలో ఆదర్శవంతులుగా లేదా రోల్ మోడల్‌గా నిలబడతారు. దయామయులు చరిత్రలో చెరగని ముద్రను వేస్తారు. దయగల వ్యక్తుల్లో నైతికత, నీతి, నిజాయితీ, సేవాతత్పరత, నిబద్దత, ప్రేమాభిమానాలు, విలువలతో కూడిన జీవన విధానాలు విధిగా కనిపిస్తాయి. దయగల వారు చీమకు కూడా హానిని తలపెట్టరు. "సకల జీవుల సేవయే మాధవ సేవ" అని పూర్తిగా నమ్ముతారు. దయగల వ్యక్తులు ఇతరులకు స్వచ్ఛందంగా సహాయం చేయగల మహత్తర శక్తి ఉంటుంది. దాతృత్వం, సహృదయత, విచక్షణ, మానవీయత, సహానుభూతి గుణాలు కలిగిన వ్యక్తులను దయామయుడిగా పరిగణిస్తారు. "మొక్కై వంగనిదే మానై వంగునా" అన్నట్లు చిన్నతనం నుంచే పిల్లల్లో దయాగుణాన్ని బోధించడం తల్లితండ్రుల బాధ్యతగా గుర్తించాలి. దయలేని ప్రపంచం నరకప్రాయమని అర్థం చేయించాలి. ప్రపంచ దయ దినోత్సవం వేదికగా దయా గుణాన్ని పిల్లల్లో అలవాటు చేయడం, బడి పిల్లల చేత ఇతరులకు సేవ అందించడాన్ని అలవాటు చేయడం, చిన్నారుల చేతుల మీదుగా పేదలకు సహాయం చేయించడం, వారి పుట్టిన రోజులను పేదల పిల్లల మధ్య జరుపుకోవడం, దయ గుణం ప్రాధాన్యాన్ని వివరించడం, దానధర్మాలు చేయడం, నిస్సహాయులకు చేయూత అందించడం, దయగల వ్యక్తులను సన్మానించడం లాంటి కార్యక్రమాలు నిర్వహించవచ్చు. దయ వర్థిల్లే ప్రపంచం స్వర్గతుల్యం. దయలేని మనిషిలో రాక్షసత్వం బయట పడుతుంది. దయాగుణంతో ప్రజల మనసులను గెలవవచ్చు. దయను ప్రదర్శించడానికి ప్రత్యేక సందర్భాలంటూ కొన్నే ఉన్నప్పటికీ, అనుక్షణం దయను చూపడం ఓ మంచి అలవాటుగా మారాలి.

# యాది మారిస్తే యమ లోకమే

- ఏండ్లు గడిచిన కూడని గుంతలు
- ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు
- ఎక్లాస్ పూర్ నుండి బిట్టుపల్లి గ్రామం వైపుగా వెళ్ళే రోడ్డు దుస్థితి





**అగ్నిధార న్యూస్ మంథని :** రహదారుల నిర్మాణం కోసం బడ్జెట్ సమావేశాలలో ప్రత్యేక నిధులు కేటాయించిన రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు ఈ దారి దుస్థితిని చక్క దిద్దలేకపోతున్నారు అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఈ మార్గం వైపుగా వెళ్లే ప్రయాణికులు.రాష్ట్ర ప్రభుత్వానికి భారీగా ఆదాయం వచ్చే ఇసుక క్వారీలు ఉన్న పెద్దపల్లి జిల్లా మంథని - ముత్తారం మండలాలలో గల ఇసుక క్వారీల నుండి వేల మెట్రిక్ క్యూబిక్ మీటర్ల మేర ఇసుక తవ్వకాలు జరుపుతూ అధిక ఓవర్ లోడ్ లతో తరలిస్తున్న ఇసుక వాహనాలు నడవడం వలన ఎన్నో ఏళ్ళుగా మంథని మండలం నుండి వయా ఎక్లాస్ పూర్ గ్రామం నుండి బిట్టుపల్లి మీదుగా ముత్తారం మండలంలోని రంగయ్యపల్లి ,ఖమ్మంపల్లి గ్రామాలకు వెళ్ళే దారి పొడవునా గుంతలు అవడంతో ఈ దారి గుండా వెళ్లే ద్విచక్ర వాహన దారులు , ఆటోలు, కార్లు,ఆర్టీసీ బస్సులలో ప్రయాణించే ప్రయాణికులకు సైతం ఆ గుంతల మార్గంలో ప్రయాణం వలన తీవ్ర ఇబ్బందులు పడుతూ , ఏదైనా చిన్న తప్పిదం జరిగిన పెద్ద పెద్ద గుంతలు ఉండటం వలన ఎక్కడ కింద పడిపోతామో అనుకుంటూ యాది మారిస్తే యమ లోకమే చూస్తావేమో అనుకుంటూ భయపడుతూ మెల్లి మెల్లిగా చాలా సమయం కేటాయించుకొని ఈ దారి గుండా వెళ్తున్నారు.ఈ దారి గుండా మంథని నియోజకవర్గ పరిధిలోని భూపాలపల్లి జిల్లా మల్హర్ రావు మండల గ్రామాలకు కూడా చాలా వరకు వాహన దారులు , ప్రయాణికులు వెళ్తూ ఉంటారు.మూడు మండలాల గ్రామాలను కలిపే ఈ దారిని గుంతలు లేకుండా అతి తొందరగా ప్రయాణికులకు ఇబ్బందులు తలెత్తకుండా ఈ మార్గాన్ని అందుబాటులోకి తీసుకురావాలని రాష్ట్ర మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబును , అధికారులను ప్రయాణికులు కోరుతున్నారు.

# డాటా ఎంట్రీ ఆపరేటర్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటి ఎన్నిక



**అగ్నిధారన్యూస్"( హైదరాబాద్ )"**టి జి ఓ భవన్ నాంపల్లి హైద్రాబాద్ లో సమగ్ర శిక్షా డేటా ఎంట్రీ ఆపరేటర్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటి ఏర్పాటు చేశారు రాష్ట్ర అధ్యక్షులుగా ఏకగ్రీవంగా సంగారెడ్డి జిల్లా కు చెందిన అనిల్ చారి రాష్ట్ర ప్రధాన కార్య దర్శిగా అమృత-రంగారెడ్డి జిల్లా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కర్ణాకర్-సిద్దిపేట జిల్లా రాష్ట్రకోశాధికారి చంద్ర శేఖర్ గౌడ్-నల్గొండ జిల్లా రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాస్ జగిత్యాల,రాష్ట్ర మహిళ అధ్యక్షులు జ్యోతి వరంగల్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు వెల్తూరి మల్లేష్ మహముబాబాద్ జిల్లా ముడుసు కనకయ్య వరంగల్ జిల్లా రాష్ట్ర ముఖ్య సలహాదారులుపి నాగేంద్ర%శీ%-నాగర్ కర్నూల్ జిల్లా,తుమ్మ రాజేందర్-సిరిసిల్ల జిల్లా,ధనలక్ష్మి - సంగారెడ్డి జిల్లా,చంద్ర శేఖర్ గౌడ్ - మహబూబ్ నగర్ జిల్లాఅధ్యక్షులు అనిల్ చారి మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని సిఎం ఇచ్చిన హామీ ప్రకారం రెగ్యులర్ చేయాలని కోరడం జరిగింది.

# కుల గణన కార్యక్రమం లో పాల్గొన్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్



**అగ్నిధారన్యూస్ "(సంగారెడ్డి)"** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల పరిధిలోని నాగ్వార్ గ్రామంలో కొనసాగుతున్న ఆర్థిక, సామాజిక,కుల గణన కార్యక్రమం లో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య పాల్గొన్నారు. అనంతరం వారు తమ కుటుంబ సభ్యుల వివరాలు నమోదు చేయడం జరిగింది.స్వంత గ్రామ ప్రజలు ఆయనను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రతాప్ కుమార్, ఆశ వర్కర్, అంగన్వాడీ టీచర్, వివోఏ మార్కెట్ కమిటీ డైరెక్టర్ విఠల్ తదితరులు పాల్గొన్నారు.

# అలుమ్ని -2024పూర్వ విద్యార్థుల సహకారంతో 30 కుర్చీలు బహుకరణ



**అగ్ని ధార న్యూస్,( రామగుండం) ....**జడ్పీహెచ్ఎస్ స్కూలు బసంత నగర్ ఆవరణలోని మండల విద్యాధికారి కార్యాలయమునకు పూర్వ విద్యార్థులు టీ.వీర బ్రహ్మ%శీ%. తాటిపాముల రమేష్. కె ఎఫ్ టి శంకర్ .ల సౌజన్యంతో 30 కుర్చీలు బహుకరించడం జరుగింది .ఈ కార్యక్రమం లో ఎంఈఓ విమల, ఐసిఐ జీడీకే ప్రెసిడెంట్ రమేష్ మ్యాజిక్ రాజా పూర్వ విద్యార్థులు తాటి పాముల రమేష్, కుందారపు శేఖర్, రెండ్ల శ్రీనివాస్, రాంచేందర్, రవి, మల్లయ్య, గణేష్, దాడి మహేష్ పాల్గొన్నారు..

# శ్లాబ్ నిర్మాణ పనులు పరిశీలన



**అగ్నిధారన్యూస్ ,(రామగుండం):** 20 వ డివిజన్ రైల్వేస్టేషన్ ఏరియాలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ%శీ%లో బాగంగా ఒక వైపు గదుల సముదాయానికి సోమవారం స్లాబ్ వేశారు. ఈ శ్లాబ్ నిర్మాణ పనులను స్థానిక కార్పోరేటర్ కన్నూరి సతీష్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా కన్నూరి సతీష్ కుమార్ మాట్లాడుతు " రైల్వేస్టేషన్ ఏరియా లో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయని నేడు స్లాబ్ నిర్మాణం చేయడమైదని, ఈ నిర్మాణంతొ చిరు వ్యాపారులకు, స్థానిక ప్రజలు హర్షిస్తున్నారని, ఈ నిర్మాణంకు సహకరిస్తున్న స్థానిక శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, మేయర్ డాక్టర్ బి.అనిల్ కుమార్ కు ధన్యవాదములు తెలిపారు, ఇంఛార్జ్ కమీషనర్ అరుణశ్రీ కి మున్సిపల్ ఇంజనీర్లకు, అధికారులకు కృతజ్ఞతలని, త్వరితగతిన నిర్మాణ చేపట్టాలని, నాణ్యతను పాటించాలని గుత్తెదారుని కోరడమైదని " అన్నారు.

# మార్కేట్ ను నిర్బంధిస్తాం



**అగ్నిధారన్యూస్,( రామగుండం):** గోదావరిఖని కూరగాయల మార్కెట్ లో పని చేస్తున్న హమాలీ లకు కూలీ రేట్లు పెంచకుంటె ఏఐటియుసి ఆద్వర్యంలో మార్కేట్ ను నిర్బంధిస్తామని హమాలీ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి గౌరవ అధ్యక్షులు మడ్డి ఎల్లా గౌడ్ పేర్కొన్నారు. సోమవారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్లో జరిగిన హమాలీ వర్కర్స్ జనరల్ బాడీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ గోదావరిఖని కూరగాయల మార్కెట్ లో పని చేస్తున్న హమాలీ లకు కూలీ రేట్లు పెంచాలని గత కొన్ని నెలల క్రితం హెూల్ సేల్ వ్యాపారుల కు మరియు లేబర్ అధికారులకు వినతి పత్రాలు ఇచ్చినా, ఇంత వరకు హమాలీ లకు కూలీ రేట్లు పెంచకుండా హెూల్ సేల్ వ్యాపారులు నిర్లక్ష్యం చేయడం సరైంది కాదని ఆయన పేర్కొన్నారు. గత మూడు సంవత్సరాల క్రితం పెంచిన కూలీ రేట్లు అమలు చేయడం వల్ల ప్రస్తుతం ఉన్న నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగి వారికి ఇచ్చే కూలీ రేట్ల డబ్బులు సరిపోవడం లేదని, అనేక అవస్తలు పడుతున్నారని ఆయన అన్నారు. పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా కూలీ రేట్లు పెంచి హమాలీ వర్కర్స్ కు న్యాయం చేయాలని ఆయన హెూల్ సేల్ వ్యాపారుల ను కోరారు. లేనిచో ఏఐటియుసి ఆద్వర్యంలో మార్కేట్ ను నిర్బంధిస్తామని ఆయన హెచ్చరించారు. ఇంకా ఈ సమావేశంలో ఏఐటియుసి నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.ఎ.గౌస్, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మద్దెల దినేష్, హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు కండె లక్ష్మయ్య, రాంచందర్, సతీష్, జానీమియా తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న కుల గణన సమగ్ర సర్వే.



**అగ్నిధార(రామగిరి మండలం):** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలంలో అన్ని గ్రామాలలో ప్రభుత్వం నిర్దేశించిన సమగ్ర సర్వే వేగవంతం అయింది. ప్రభుత్వము కుల గణనా, ఆర్థిక, రాజకీయ ఇతర అంశాలపై సర్వే నిర్వహిస్తుంది. ఈ క్రమంలో రామగిరి మండలంలో 17 గ్రామాలలో సర్వేను 102 మంది ఏనుమ్యూరేటర్లు నిర్వహిస్తున్నారు. ఇంటింటికి వెళ్లి వారి స్థితిగతులను అడిగి తెలుసుకుంటున్నారు. ఎంపీడీఓ బద్రి శైలాజ రాణి, ఎంపీఓ దేవరకొండ ఉమేష్,ఐసీడీఎస్ సూపర వైజర్ లు పల్లె అనిత, పర్కల.శారదా, డిప్యూటీ తహసీల్దార్ రుద్రంబట్ల మానస, మండల వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్, ఆర్.ఐ లు కే. మహేష్,రెవెల్లి నిహారిక, ఐకేపీ ఏపీఎం గొట్టే స్వరూప రాణి, గ్రిడ్ ఏ.ఈ వాసవి, ఉపాధి ఈ.సీ రాసపల్లి లక్ష్మన్ లు ఆయా గ్రామాలలో సర్వే పనులను పరిశీలిస్తున్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన ఎమ్మెల్యే



**అగ్ని ధార న్యూస్ (ఆమనగల్లు):** సోమవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే , అనంతరం పడకల్, తలకొండపల్లి, వెల్జాల్ గ్రామాలలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో తలకొండపల్లి మండలం ముఖ్య నాయకులు మరియు అధికారులు రైతులు పాల్గొన్నారు.

# వినతి పత్రం అందజేతా



**అగ్ని ధార న్యూస్ (ఆమనగల్లు):** మాగుడుల మండలం కలకొండ గ్రామం నుంచి శనిగల గుట్ట తండా వరకు గత బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంలో బీటీ రోడ్డు మంజూరు చేయడం జరిగింది. బీటీ రోడ్డు నక్షలో ఉండటంతో బౌండరీస్ ను ఫిక్స్ చేసి సర్వే చేయగలరని మాడుగుల మండలం ఎమ్మార్వో కి, గొర్రె పవన్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది . ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎల్లికంటి సైదులు, మాజీ సర్పంచ్ జైపాల్ నాయక్, మాజీ వార్డు మెంబరు రంజీ, శంకర్ లాల్ , లక్ష్మణ్, శ్రీశైలం, నరేష్, రఘు, బీమ్లాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ మౌలానా అబుల్ కలం ఆజాద్ జయంతి



**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్ :**హమ్మదాబాద్ మండల్ లో సోమవారం నాడు స్వతంత్ర భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి,స్వాతంత్ర సమరయోధుడు గొప్ప విద్యా వేత్త, శ్రీ మౌలానా అబుల్ కలాం ఆజాద్ 136 వ జయంతి సందర్భంగా భారతీయ విద్యారంగాన్ని పరిపుష్టంగా తీర్చిదిద్దిన ఆ మహనీయున్ని స్మరించుకుంటూ ఆయన చిత్రా పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షుడు విష్ణు వర్ధన్ రెడ్డి, మాజీ యంపిపి శాంతిరంగ్య ,డిపిసిసి ఉపాధ్యక్షుడు రామ్ లాల్, మాజీ కో ఆప్షన్ రహీం, మాజీ యం పి టి సి, అక్బర్, అనంతయ్య, రాములు, ప్రదీప్ రెడ్డి,మహేందర్, సురేష్, పాటి గోపాల్ అన్వర్ చాసుస్ యాదయ్య ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఓసిపి 5 ఈపి ఆపరేటర్ మృతి



పార్థీవ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించిన ఆర్జీ వన్ జి.ఎం. ఏఐటీయుసి నాయకులు.

**అగ్నిధార న్యూస్,( రామగుండం):** గోదావరిఖని బస్టాండ్ వద్ద ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఓసిపి 5 ఈ.పి.ఆపరేటర్ సుద్దాల రాంచందర్ పార్థీవ దేహాన్ని గోదావరిఖని సింగరేణి ఏరియా హాస్పిటల్ లో సందర్శించి నివాళులు అర్పించిన ఆర్జీ వన్ జనరల్ మేనేజర్ లలిత్ కుమార్, పర్సనల్ మేనేజర్ కిరణ్ బాబు, అడిషనల్ సి.ఎం.ఓ డాక్టర్ కిరణ్ రాజ్, ప్రాజెక్టు అధికారి చంద్రశేఖర్, వెల్ఫేర్ ఆఫీసర్, గుర్తింపు సంఘం ఏఐటీయుసి కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, బ్రాంచి ఉపాధ్యక్షులు మాదన మహేష్, ప్రాజెక్టు కార్యదర్శి గుర్రం ప్రభుదాస్, బిఎంఎస్ నాయకులు యాదగిరి సత్తయ్య తో పాటు తదితరులు ఉన్నారు. అదేవిధంగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారు సానుభూతి వ్యక్తం చేశారు.

# హాస్పిటల్ నిర్మాణమునకు అనుమతించవద్దు



## నందిల్స్ కాలనీవాసులు కలెక్టర్కు వినతి

**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా:** వనపర్తి పట్టణంలోని నందిహిల్స్ కాలనీ,ప్రభుత్వ మహిళా డిగ్రీ కాలేజీ వెనకాల నివాస గృహాల మధ్యలో ఆసుపత్రి నిర్మాణం నిలిపివేయాలని కోరుతూ కాలనీవాసులు వనపర్తి కలెక్టర్ కి సోమవారం వినతిపత్రం ఇచ్చారు.నందిహేల్స్ కాలనీ ప్రభుత్వం మహిళా డిగ్రీ కళాశాల వెనకాల డీటీసీపీ అప్రూవ్డ్ ప్లాట్ నెంబర్ 117 లో నివాస గృహాల మధ్య ఒక ప్రైవేట్ ఆసుపత్రి నిర్మాణం చేయబోతున్నారని తెలిసిందని ఇండ్ల మధ్య నివాస ప్రాంతంలో ఆసుపత్రి నిర్మాణం చేయవద్దని, యజమానితో కాలనీ వాసులు మౌఖికంగా మాట్లాడారు. కాని వారు కాలనీవాసుల అభ్యంతరాన్ని తిరస్కరించారని, కాలనీ వాసుల మాటలను పట్టించుకోకుండా ఇక్కడ ఆసుపత్రి నిర్మాణం ఖచ్చితంగా చేస్తామని చెబుతున్నందుకు , కాలనీలో ఆసుపత్రి నిర్మించుట వలన చుట్టుపక్కల ఆవాస ప్రాంతాలలోని ప్రజలకు ఆరోగ్య మానసిక సమస్యలతో పాటు పార్కింగ్ సమస్యలు మరి ఇతరత్రా అనేక సమస్యలు వస్తాయని,కావున ఇట్టి నిర్మాణమును మా కాలనీ వాసులు అందరం వ్యతిరేకిస్తున్నామని దయచేసి ఆసుపత్రి భవన నిర్మాణాన్ని నిలుపుదల చేయాలని వారు జిల్లా కలెక్టర్ ను కోరినారు. ఈ వినతి పత్రం అందించిన వారిలో ఉంద్యాల సుధాకర్ రెడ్డి, కొండ గోపాల్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి చంద్రశేఖర్ రాఘవేందర్, మణెమ్మ, రవి, దామోదర్ రెడ్డి,శివారెడ్డి,తిరుపతిరెడ్డి ఉమాదేవి,అరుణ,రాఘవేందర్ తదితరులు ఉన్నారు.

# శ్రీ చైతన్య పాఠశాలలో లిమౌలానా అబుల్ కలాం ఆజాద్ జన్మదిన వేడుకలు




**అగ్నిదారన్యూస్ గోదావరిఖని:** గోదావరిఖని సంజయ్ నగర్ లోని స్థానిక శ్రీ చైతన్య పాఠశాలలో జాతీయ విద్యా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ మాట్లాడుతూ... మౌలానా అబుల్ కలాం ఆజాద్ జన్మ దినమును జాతీయ విద్యా దినోత్సవాన్ని గా జరుపుకుంటామన్నారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ గొప్ప రాజకీయ వేత్త ప్రఖ్యాత పండితుడని వీరు భారతదేశంలో మొదటి విద్యా విధానాన్ని రూపొందించి నిర్బంధ విద్యనుప్రవేశపెట్టారు. వీరు భారతదేశంలో జవహర్ లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయాన్ని రూపొందించి ఎంతో మందికి విద్యా అవకాశాలు కల్పించారని. తాను సౌదీ అరేబియాలో జన్మించిన కూడా మన భారతీయ సంస్కృతిని ప్రోత్సహించి. సేవలు అందించిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ కి అతని మరణానంతరము 1992 లో భారతరత్న పురస్కారం లభించిందని, ప్రిన్సిపాల్ విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు సమర్పించి వారిని స్మరించుకుని విద్యార్థులని ఇలాంటి గొప్ప వ్యక్తుల బాటలో నడవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డీన్,లు,ఇంచార్జిలు,ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

# మీరు భయపడకండి .. ధైర్యంగా ఉండండి

.. వెంటనే మమ్మల్ని సంప్రదించండి.

.. మీ రక్షణ కోసమే – మేమున్నాం

: పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్.,



**అగ్నిధార న్యూస్ ( రామగుండం),: రామగుండం కమీషనరేట్ పోలీసు కార్యాలయం నందు** తెలంగాణ రాష్ట్ర ఉమెన్ సేఫ్టీ వింగ్ వారిచే రామగుండం పోలీస్ కమీషనరేట్ షీ టీమ్ విభాగానికి జారిచేయబడిన టీజింగ్, ర్యాగింగ్, వర్క్ ప్లేస్ హరస్మెంట్, సోషల్ మీడియా హరస్మెంట్, తల్లితండ్రులు పిల్లలపై దృష్టి అవగాహన సంబందించిన గోడ పత్రికలను రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్ ఐజి అధికారులు, షీ టీమ్ సిబ్బంది తో కలిసి పోస్టర్స్ ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ..... ఎవరైనా మిమ్మల్ని ఫేస్బుక్ ఇన్స్టాగ్రామ్ వాట్సాప్ స్నాప్ చాట్ టెలిగ్రామ్ లాంటి సామాజిక మాధ్యమాల ద్వారా వేధింపులకు, లైంగిక వేధింపులకు గురిచేసిన, మిమ్మల్ని బ్లాక్ మెయిల్ చేసిన, మీరు పని చేస్తున్న ప్రదేశంలో ఎవరైనా మీ వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగించిన వెంటనే షీటిమ్స్ వారిని సంప్రదించాలని మీరు పని చేసే ప్రదేశాలలో స్వేచ్ఛగా సురక్షితంగా పనిచేయడం ఒక మహిళ ఉద్యోగిగా మీ హక్కు అని, పిల్లల విద్యార్థినిల యువతుల, మహిళల రక్షణే ప్రధాన లక్ష్యం అని మీరు ఎవరివలనైనా ఇబ్బందికి గురైతే భయపడకండి.. ధైర్యం గా ఉండండి.. వెంటనే డయాల్ 100, స్థానిక పోలీస్ అధికారులను, రామగుండం పోలీస్ కమీషనరేట్ షీ టీమ్స్ వాట్సాప్ 6303923700, ఫేస్బుక్ : Sheteam Ramagundam, ట్విట్టర్ : Shetea mr gm, ఇంస్టాగ్రామ్: sheteamrgm ల ద్వారా సంప్రదించండి... మీ రక్షణ కోసమే – మేమున్నాం అని తెలిపారు. తల్లిదండ్రులు రోజు కాసేపు మీ పిల్లలతో మాట్లాడండి, సరదాగా సమయం కేటాయించాలి. సమాజంలోని మంచి చెడుల గురించి అర్థమయ్యేలా వారికీ చెప్పండి, పిల్లలకు గుడ్ టచ్ మరియు బ్యాడ్ టచ్ ల గురించి పూర్తి అవగాహన కలిపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి రాజు స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్రరావు, మంచిర్యాల జోన్ సిటీ ఇన్చార్జి ఎస్ఐ హైమ, పెద్దపెల్లి మంచిర్యాల జోన్ పరిధి షీ టీమ్ సిబ్బంది పాల్గొన్నారు.

# 25 లోపు కమిటీలు పూర్తి చేయాలి

బిజెపి సంస్థాగత ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాజేందర్ రెడ్డి.



**అగ్నిధారన్యూస్ వనపర్తి జిల్లా :** జిల్లా కేంద్రంలోని లక్ష్మీ కృష్ణ గార్డెన్స్ లో భారతీయ జనతా పార్టీ వనపర్తి నియోజకవర్గం సంస్థాగత ఎన్నికల నిర్వహణపై వర్క్ షాప్ 20 –24 జిల్లా అధ్యక్షులు డి.నారాయణ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.

కార్యక్రమ ముఖ్య అతిథి,జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి చదువు రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ మండల స్థాయిలో సంస్థాగత స్థానిక ఎన్నికలపై వర్క్ షాపును ఈనెల 15 లోపు పూర్తి చేసుకోవాలని పార్టీ నియమావళి ప్రకారం 200 సభ్యత్వంతో అర్హత సాధించిన ప్రతి పోలింగ్ బూత్ లో ఇరవై ఒక్క మందితో పోలింగ్ బూత్ కమిటీ నియమించాలని కమిటీలో మహిళలు ఎస్సీ ఎస్టీ వర్గాలు తప్పనిసరి ఉండాలని పోలింగ్ బూత్ లో ఇద్దరు క్రియాశీలక సభ్యత్వం కలిగి ఉండాలని 25 తేదీ లోపు మండల కమిటీ ఎన్నిక జరగాలని మండలంలోని 75 శాతం పోలింగ్ బూత్ కమిటీలు పూర్తి చేసుకుంటేనే మండల కమిటీ ఎన్నికకు అర్హత వస్తుందని పేర్కొన్నారు.పార్టీ సభ్యత్వ నమోదులో వనపర్తి అసెంబ్లీ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కేంద్ర మంత్రివర్యులు జి. కిషన్ రెడ్డి కేంద్ర మంత్రి బండి సంజయ్ నియోజకవర్గం తర్వాత స్థానంలో ఉందని,పార్లమెంటు ఎన్నికల్లో బిజెపికి ఓటేసిన 63000 మంది ఓటర్లలో ప్రతి రెండవ ఓటర్ను పార్టీ సభ్యుడిగా నమోదు చేయించడం జరిగిందని ఇదే ఉత్సాహంతో రాబోయే స్థానిక ఎన్నికలలో కాషాయ జండా ఎగిరే విధంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా సభ్యత్వ ఇన్చార్జి వేముల నరేందర్ రావు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబి రెడ్డి వెంకట్ రెడ్డి జిల్లా సభ్యత్వ కన్వీనర్ మాజీ జడ్పీ చైర్మన్ ఆర్ లోకనాథ్ రెడ్డి అసెంబ్లీ సభ్యత్వ ఇన్చార్జి మున్నూరు రవీందర్ బిజెపి రాష్ట్ర నాయకులు మెంటేపల్లి పురుషోత్తం రెడ్డి బి శ్రీశైలం జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి ఉపాధ్యక్షులు ఏ సుమిత్రమ్మ ఏ సీతారాములు ఆర్ వెంకటేశ్వర్ రెడ్డి కార్యదర్శులు ఎం చెన్నయ్య కే శివారెడ్డి బి రాము అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్ యువమోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి కదిరే మధు జిల్లా అధికార ప్రతినిధి మీడియా ఇన్చార్జి పెద్దిరాజు మణి వర్ధన్ సాగర్ మహిళా మోర్చా మాజీ అధ్యక్షురాలు వారణాసి కల్పన మోర్చాల జిల్లా అధ్యక్షులు శ్రీమతి అశ్విని రాధా రాఘవేందర్ గౌడ్ గంధం ప్రవీణ్ రాజశేఖర్ గౌడ్ మండల అధ్యక్షులు బచ్చు రాము సంద వెంకటేష్ కంచి ఆంజనేయులు నారాయణ అజయ్ గౌడ్ కావలి తిరుపతయ్య విష్ణువర్ధన్ యు మోర్చా అధ్యక్షులు ఎద్దుల రాజు పట్టణ ప్రధాన కార్యదర్శిలు సూగూరు రాము మామిళ్ళపల్లి రాయన్న తదితరులు పాల్గొన్నారు.

# ఖనిలో టిఆర్ఎస్ పార్టీ నిరసన దీక్ష




## చిరు వ్యాపారులకు అండగా బి.ఆర్.ఎస్ పార్టీ

## మాజీ ఎమ్మెల్యే చందర్

**అగ్నిదారన్యూస్ గోదావరిఖని:** ప్రగతి సాధించడం అభివృద్ధి ప్రజలను వెదింవడం కాదు నిర్మించడం అభివృద్ధి కుల్చడం కాదని... పాలకులు అభివృద్ధి పెరిట చిరు వ్యాపారుల పొట్ట కోడుతున్నరని, చిరు వ్యాపారులకు న్యాయం జరిగేంతా వరకు పోరాటం చేస్తామని మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. సోమవారం గోదావరిఖని ప్రధాన చౌరస్తలో చిరు వ్యాపారులు ప్రత్యామ్నాయం నష్టం పరిహారం చేల్లించాలని డిమాండ్ చేస్తూ మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ నిరసన దీక్ష చేపట్టారు. చందర్ మాట్లాడుతూ... రామగుండం కార్పొరేషన్ పరిధిలో అభివృద్ధి పేరిట ఇటీవల అధికారులు ఇష్టానుసారంగా కూల్చివేతలు చేపట్టారని, దీంతో వ్యాపారస్తులు రోడ్డున పడ్డారని ఆరోపించారు. వ్యాపారస్తులకు ఎలాంటి ప్రత్యామ్నాయ మార్గాలు చెప్పకుండా కూల్చి వేయడంతో దిక్కుతోచని స్థితిలో వ్యాపారస్తులు ఉన్నారని అన్నారు. వెంటనే చిరు వ్యాపారులకు ప్రత్యామ్నాయ మార్గాలు చూపించాలని డిమాండ్ చేశారు. దశాబ్దాల కేసీఆర్ పాలనలో రామగుండం కార్పొరేషన్ కు అధిక మెత్తంలో నిధులను కెటాయుంచి అభివృద్ధి పథంలో నడిపించారు. కె.టీ.ఆర్ రామగుండం కార్పోరేషన్ కు 100 కోట్లు (టి యు ఎఫ్ డి సి) ద్వారా నిధులు మాంజూరు చేసి ఈ ప్రాంత అభివృద్ధి కి కృషి చేశామని గుర్తు చేశారు. ఎన్టీపీసీ, మేడిపల్లి సెంటర్లో చిరువ్యాపారులకు ఎలాంటి ప్రత్యామ్నాయం చూపకుండా వారి దుఖణాలు కుల్చి వారి జీవితాలను రోడ్డు మీదపడేశారు. గోదావరిఖని పట్టణంలో ఓల్డ్ అశోక్ టాకిస్, గాంధీ నగర్ హనుమాన్ నగర్ లో చిరువ్యాపారుల దుకణాలను కుల్చారు. గతంలో బడికెల రాజలింగం చైర్మన్ గా ఉన్న సమయంలో చిరువ్యాపారులకు గాంధీ నగర్ ఏరియాలో నూతన దుకణాలను ఎర్పాటు చేశారని గుర్తు చేశారు. గోదావరిఖని లో చిరువ్యాపారులకు ఎలాంటి ప్రత్యామ్నాయ చూపకుండా దుకణాలను కుల్చడం దారుణం అన్నారు. ప్రజలకు అన్యాయం జరుగుతుంటే చూస్తూ ఉరుకోమన్నారు. అధికార పక్షం ప్రతిపక్షాల పై కేసులు పేడుతూ నోరునోక్కే ప్రయత్నం చేస్తుందన్నారు. అహంకారపు పాలనను సాగిస్తున్న అధికార పార్టీ కి ప్రజలు బొందపెట్టేందుకు సిద్ధం కావాలన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం వందలాది కేసులు పెట్టినా బెదరకుండా కోట్లాడినామని చిరు వ్యాపారులకు ప్రత్యామ్నాయం చూపి వారికి నష్ట పరిహారం చెల్లించానాకే దుకణాలు కుల్చాలని డిమాండ్ చేశారు. చిర వ్యాపారులకు అండగా బి.ఆర్.ఎస్ పార్టీ నిలుస్తుందన్నారు. నిరసన దీక్షకు న్యూ ఇండియా పార్టీ నాయకులు జె.వి.రాజు, వెముల అశోక్ లు సంఘీబావం తెలిపారు. మరియు 8వ కాలనీ టిఆర్ఎస్ పార్టీ నాయకులు కూడా దీక్షకు మద్దతు తెలిపారు. ఈ నిరసన దీక్ష లో రామగుండం నగర డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు మాజీ జడ్పీటీసీ అమల నారాయణ, కార్పోరేటర్లు పెంట రాజేష్, పాముకుంట్ల భాస్కర్, బాదె అంజలి, కల్వచర్ల కృష్ణ వేణి, కుమ్మరి శ్రీనివాస్ ,గాధం విజయ, అయుత శివ కుమార్, జనగామ కవిత సరోజినీ,మజీ వైస్ ఎంపీపీ మట్ట లక్ష్మి, మాజీ సర్పంచ్ లు ధరని ,రాజేష్ ,బండారి ప్రవీన్, పల్లె శ్రీనివాస్, ఆర్శనపల్లి శ్రీనివాస్, మేకల పోశం, కొలిపాక మధుకర్ రెడ్డి, బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు గోపు అయులయ్య యాదవ్, జె.వి.రాజు, తాళ్ల రాజయ్య,నారాయణదాసు మారుతి, ?అచ్చే వేణు,నూతి తిరుపతి ,చెలకలపల్లి శ్రీనివాస్, మేతుకు దేవరాజ్, బోడ్డుపల్లి శ్రీనివాస్, బోడ్డు రవీందర్ బోబ్బలి సతీష్, జక్కుల తిరుపతి, మేడి సదయ్య,సింహచలం రత్నాకర్,ముల్కల కోంరయ్య సట్టు శ్రీనివాస్, శేషగిరి, ముద్దసాని సంధ్యా రెడ్డి, దొమ్మెటీ వాసు, పిల్లి రమేష్, బుర్ర శంకర్, యాసర్ల తిమ్మెతి, సారయ్య నాయక్, అల్లం అయులయ్య, బచ్చాల రాములు, గుంపుల లక్ష్మి,కిరన్ జీ, ఆవునూరి కొడి రామకృష్ణ, వెంకటేష్ కర్రీ ఓదేలు ,కుమార్, రామరాజు, సుజాత ,మేడి సదానందం, రాకేష్ ,తదితరులు పాల్గొన్నారు.



# ఇంచార్జ్ కమిషనర్ వినతి పత్రం ఇచ్చిన ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు



**అగ్నిధారన్యూస్ గోదావరిఖని:** రామగుండం కార్పొరేషన్ పరిధిలో అక్రమంగా ప్రధాన నాలను కుదించి దానిపై భవన నిర్మాణాన్ని చేపట్టిన సాయిలీల బార్ అండ్ రెస్టారెంట్ పై చర్యలు తీసుకోవడంతో పాటు ఆ నిర్మాణాన్ని తొలగించాలని అఖిల భారత యువజన సమైక్య పక్షాన రామగుండం నగరపాలక సంస్థ ఇంచార్జ్ కమిషనర్ అరుణశ్రీ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మార్కపురి సూర్య మాట్లాడుతూ.. "రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ఎఫ్ సి ఐ మరియు ప్రజల అవసరాల రీత్యా వ్యర్థాలను వదలడానికి పారిశ్రామిక ప్రాంతంలో ప్రవహిస్తున్న ప్రధాన నాలా 30 నుండి 40 ఫీట్లు వెడల్పు ఉండేదని అయితే ఈ ప్రధాన నాలను సాయిలీల బార్ అండ్ రెస్టారెంట్ నిర్మించడానికి ఐదు నుండి 10 ఫీట్లకు కుదించి ఎలాంటి సెట్ బాక్ వదలకుండా సాయి లీల బార్ అండ్ రెస్టారెంట్ భవనాన్ని నిర్మించడం జరిగిందని తెలిపారు.రామగుండం కార్పొరేషన్ల ప్రవహిస్తున్న నాలా ఎక్కడి నుండి ఎక్కడి వరకు ప్రవహిస్తుంది అనే సమాచారం కూడా మున్సిపల్ కార్యాలయంలో లేకపోవడం దురదృష్టకరమని వారన్నారు. సాయి లీల బార్ అండ్ రెస్టారెంట్ వారు 10 ఫీట్లకు నాలను కుదించడం మూలంగా నాలా పూర్తిగా జామ్ కావడంతోపాటు సాయి లీల ఎదురుగా హోండా షోరూం పక్కన కాలువ నీరుజమై పూర్తిగా బురదమయంగా మారిపోయిందని తెలిపారు.నూతన మున్సిపల్ చట్టం ప్రకారం నాళాలపై నిర్మాణం కానీ నాలాను కబ్జా గాని చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని స్పష్టంగా ఉన్నప్పటికీ గతంలో ఎన్నోసార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ నగరపాలక సంస్థ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం సరైంది కాదని వారన్నారు. రామగుండంలో నాలాపై అనేక నిర్మాణాలు ఉన్నప్పటికీ ఒక్కో దానికి ఒక్కో రకమైన నిబంధనలు పాటించడం సరైన విధానం కాదని విమర్శించారు. ఇప్పటివరకు నాళాల పై ఉన్న నిర్మాణాలను ఏ విధంగా అయితే కూల్చివేశారో అదే విధంగా వెంటనే సాయి లీల భవనాన్ని కూడా కూల్చివేయాల డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రామగుండం నగరపాలక సంస్థ అధికారులు ఇంచార్జ్ కమిషనర్ స్పందించి వెంటనే సాయి లీల పక్కన ఉన్న నాలను వెడల్పు చేయడంతో పాటు నాలాపై నిర్మించిన భవనాన్ని తొలగించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నగరఅధ్యక్ష కార్యదర్శులు సాదుల శివకుమార్ ,ఆసాల నవీన్ మరియు రాణవేణి సుధీర్ కుమార్ పాల్గొన్నారు.

# మహా రాష్ట్రంలో కాంగ్రెస్ కూటమిదే అధికారం

## మాజీ మంత్రి చిత్తరంజన్ దాస్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** మహారాష్ట్రలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల లో భాగంగా వాషిం నియోజకవర్గ కూటమి అభ్యర్థి డాక్టర్ సిద్ధార్థ గెలిపే లక్ష్యంగా నిర్వహించిన ప్రచారంలో ప్రధాన రహదారిలో భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది.ప్రచారలో భాగంగా నియోజక వర్గం లోని ప్రధాన వీధులలో కాంగ్రెస్ కార్యకర్తలతో మాజీ మంత్రి చిత్తరంజన్ దాస్ ఎమ్మెల్యే అభ్యర్థి సిద్ధార్థ కు మద్దతుగా ప్రచారం నిర్వహిస్తూ, ఆయన మాట్లాడుతూ, రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీనిగెలిపించుకోవాలని,బడుగు బలహీనవర్గాలకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలి అని భారీ ర్యాలీ నిర్వహిస్తు మహారాష్ట్రలో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో, రమేష్ నాయక్, నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యత



## సర్పంచుల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు గూడూరు లక్ష్మీనరసింహ రెడ్డి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** పత్రీజీ జయంతి సందర్భంగా పిరమిడ్ లో ఉన్న ప్రతి ఒక్కరి తో,మొక్కలు నటే కార్యక్రమం చేపట్టిన సర్పంచుల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు గూడూరు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డిగ్రీన్ ఇండియా ఛాలెంజ్ ఆధ్వర్యంలో మాజీ రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్ పిలుపుమేరకు దేశవ్యాప్తంగా మొక్కలు నాటే కార్యక్రమం ఉద్యమంలా కొనసాగుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా ఈ రోజు పత్రీజీ జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రపంచంలో ప్రసిద్ధిగాంచిన మహేశ్వర మహా పిరమిడ్ ఆవరణలో పిరమిడ్ ట్రస్ట్ సభ్యులు పత్తి రవికుమార్,చంద్రశేఖర,నిర్మల మాధవి మరియు గ్రీన్ ఇండియా చాలెంజ్ కోఆర్డినేటర్ సతీష్ లతో కలిసి రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షుడు గూడూరు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి, పత్రీజీ శక్తి స్థల్ ప్రాంతంలో మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా ట్ర స్టు సభ్యులు మరియు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటాలనే సంకల్పంతో మొదలుపెట్టిన ఈ కార్యక్రమం భావితరాలకు ఎంతగానో ఉపయోగపడుతుందని మొక్కలు నాటడం సామాజిక బాధ్యత అని అన్నారు పత్రీజీ గారి జన్మదిన పురస్కరించుకొని ఈ కార్యక్రమం చేపట్టడం చాలా సంతోషంగా ఉందని అదేవిధంగా బావి తరాలకు మనము ఏదైనా ఇవ్వాలి అంటే ప్రకృతి వనరులు కాపాడడమే అని తెలిపారు. ఈ కార్యక్రమానికి కర్త, కర్మ, క్రియ అయిన సంతోష్ కుమార్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.సామాజిక సేవా కార్యక్రమాలలో ,ముందుండే మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్ ఆ పత్రీజీ ఆశీస్సులతో ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో నిర్వహించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రవాస భారతీయురాలు ఉమ,గ్రీన్ ఇండియా చాలెంజ్ కోఆర్డినేటర్లు రాజు,రాహుల్,రమేష్,పిరమిడ్ సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్రంలో పెట్టుబడులకు సైబర్ వ్యూ ఆసక్తి



## – ఐటీ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు

**అగ్నిధార న్యూస్ మంథని :** టెక్నాలజి హబ్ ల నిర్మాణం, నూతన పరిశోధనలకు అనువైన వాతావరణం కల్పించడంలో విశేష అనుభవం ఉన్న సైబర్ వ్యూ అనే మలేషియన్ సంస్థ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి కనబర్చింది. ప్రస్థుతం మలేషియా పర్యటనలో ఉన్న ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు తో ఆ సంస్థ ప్రతినిధులు సోమవారం నాడు కౌలాంలంపూర్ లో సమావేశమై ద్వైపాక్షిక సంబంధాల పట్ల చర్చలు జరిపారు. సమావేశంలో పిసిసి అధ్యక్షులు మహేష్ గౌడ్. తెలుగు మూలాలున్న సెలంగోర్ ప్రావిన్స్ డిప్యూటీ ప్రెసిడెంట్ గణబతిరావు వీరమన్, హైదరాబాద్ కు చెందిన టీ కన్సల్ట్ సంస్థ ఛైర్మన్ సందీప్ మక్తల పాల్గొన్నారు. తెలంగాణలో జరిగిన సాంకేతిక పురోగతులు, డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను స్వయంగా చూసేందుకు గణబతిరావును తెలంగాణకు ఆహ్వానించినట్లు మంత్రి శ్రీధర్ బాబు ఈ సందర్భంగా వెల్లడించారు. మలేషియాలో విద్యార్థులకు స్కిల్ డెవలెప్మెంట్ లో శిక్షణ ఇచ్చేందుకు సెలంగోర్ ప్రావిన్స్ ప్రభుత్వ ప్రతినిధులకు టీ కన్సల్ట్ సంస్థ మధ్య అంగీకారం కుదిరింది.

# వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



## ఎమ్మెల్యే కాసిరెడ్డి నారాయణరెడ్డి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** తలకొండపల్లి మండలం పడకల్, వెల్జాల్ గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వ%శీ% వడ్ల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వడ్ల కొనుగోలు కేంద్రంలో రైతులు ధాన్యం అమ్ముకోవాలని, ప్రభుత్వం వరికి పూర్తి మద్దతు ధరను కల్పిస్తుంది అన్నారు. దళారులకు విక్రహించి మోసపోవద్దు అన్నారు. ఈ అవకాశాన్ని, రైతులందరూ వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి, కిసాన్ సెల్ రాష్ట్ర నాయకులు మోహన్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నరసింహ, టిపిసిసి సభ్యులు శ్రీనివాస్ గౌడ్, సింగల్ విండో ఛైర్మన్ కేశవరెడ్డి, భగవాన్ రెడ్డి, అంజయ్య గుప్తా, కృష్ణ, చెన్నకేశవులు, శ్రీనివాస చారి, జైపాల్ రెడ్డి, అంబాజీ, అజీజ్, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అంగన్వాడీ టిచర్లకు నియామక పత్రాలు అందజేత



**అగ్నిదార న్యూస్ (ఎండపల్లి) :** జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజ కవర్గంలోని గొల్లపల్లి, వెంగళాయిపేట, బతిక పల్లె,లింగాపూర్ గ్రామాల లో అంగన్వాడీ ఆయలుగా గతంలో పనిచేసిన వారికి, అంగన్వాడీ టిచర్లుగా ప దోన్నతి పొందిన టీచర్లకు సోమవారం రోజున ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ధర్మపురిలోని వారి క్యాంపు కార్యాలయంలో నియామక పత్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# యువత స్వయం ఉపాధితో అభివృద్ధి చెందాలి

## మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** రాంనుంతల గేట్ దగ్గర టీ కనెక్ట్" టీ స్టాల్ ను రామచందర్ నాయక్ ఏర్పాటు చేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కడ్తాల్ మండల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మరియు కడ్తాల్ మండలం మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ ఆమనగల్లు మాజీ జెడ్పిటిసి అనురాధ పత్య నాయక్ తో కలిసి ప్రారంభించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమాన్ని పురస్కరించుకొని జడ్పిటిసి మాట్లాడుతూ యువకులు ఎవరిపై ఆధారపడకుండా తనకు తాను ఉపాధిని సృష్టించుకుని స్వయంగా ముందుకు సాగాలని స్వయంకృషితో ఎదగాలని సూచించారు అదేవిధంగా టీ స్టాల్ ను ఏర్పాటుచేసిన ఓనర్ రామచందర్ నాయక్ ని శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వీరయ్య, రైతు కోఆర్డినేటర్ వీరయ్య మాజీ ఎంపిటీసీలు సరిత పంతు కుమార్, సర్పంచులు సోనా శ్రీను, రాములు నాయక్, పూజ దేవా నాయక్, స్థానిక నాయకులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఈత చెట్లను నరికి వేసిన వారిపై చర్యలు తీసుకోవాలి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కల్వకుర్తి మండలం తర్నికల్ గ్రామంలో జరుగుతున్న భూ పోరాటంలో భాగంగా కొంతమంది పెత్తందారులు భూ కబ్జా చేసి 348, 349 గల సర్వే నెంబర్లు 230 ఈత చెట్లు 60 తాటి చెట్లు ఉండగా తర్నికల్ గీతా కార్మికులు వృత్తిని నమ్ముకుని ఈదులు తాళ్లు గీసుకుంటూ జీవనం కొనసాగిస్తున్న గీత కార్మికుల ను జీవన ఉపాధి కోల్పోయే విధంగా మానసికంగా దెబ్బతీసేలా భూ కబ్జాదారులు తాటి చెట్లను ఈత చెట్లను అక్రమంగా నరికి వేయడం జరిగింది. అందుకుగాను చెట్లను నరికిన వ్యక్తులపై అధికారులు చట్టరిత్యామైన చర్యలు తీసుకోవాలని తర్నికల్ గౌడ సంఘం ద్వారా ఎక్సైజ్ ఎస్సై వివేక్ కి వినతి పత్రం అందజేశారు. గౌడ సంఘం అధ్యక్షులు బలుమురు పరుశురాములు గౌడ్, గౌడ సంఘం మండల ప్రధాన కార్యదర్శి తాళ్ల సురేష్ గౌడ్, మండల ఉపాధ్యక్షులు గదామోని చెన్న గౌడ్,బల్మూర్ ప్రశాంత్ గౌడ్,కొండేటి వెంకటయ్య గౌడ్,కొండేటి జాంగిర్ గౌడ్, రాములు గౌడ్, కోడిపర్తి నవీన్ గౌడ్, కొంక అరవింద్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, గణేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# యువజన కాంగ్రెస్ నాయకులపై కేసు కొట్టివేత



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కల్వకుర్తి నియోజకవర్గం గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో, 2021 లో ఉద్యోగాల కోసం నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకులు కల్వకుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. క్యాంపు కార్యాలయం పై కాంగ్రెస్ పార్టీ జెండాను యువజన కాంగ్రెస్ నాయకులు ఎగరవేయడం వలన ఆ నిరసన కార్యక్రమంలో పాల్గొన్న 28 మంది యువజన కాంగ్రెస్ నాయకులపై ఆనాడు ప్రభుత్వం కేసులు పెట్టడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ నాయకులు, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు న్యాయవాది జగన్ గత మూడేళ్లుగా ఈ కేసును వాదిస్తున్నారు ఈరోజు కేసుని కొట్టివేయడం జరిగింది. ఈ సందర్భంగా తమకు సహకరించినటువంటి పెద్దలందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# సర్వే వివరాలను పకడ్బందీగా సేకరించాలి

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

## ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేలా చూడాలి

## పెద్దపల్లి మండలంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్



**అగ్నిధారన్యూస్,పెద్దపల్లి, నవంబర్ -11:-** ప్రభుత్వం చేపట్టిన ఇంటింటి సర్వే ద్వారా జిల్లాలోని కుటుంబాల వివరాలను పకడ్బందీగా సేకరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి మండలంలో విస్తృతంగా పర్యటించి ధాన్యం కొనుగోలు కేంద్రాలు, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ను పరిశీలించారు.

పెద్దపల్లి మండలంలోని కాపులపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రం, కాసులపల్లి, పాలితం గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలు, గ్రామంలో జరుగుతున్న సమగ్ర ఇంటింటి సర్వే ను కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ... సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ పక్కగా చేయాలని, ప్రతి కుటుంబం వివరాలు పక్కాగా సేకరించాలని, ఏ ఒక్క కుటుంబం కూడా మిస్ కావడానికి వీల్లేదని కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రతి రోజు 15 కుటుంబాల వివరాలు సేకరించాలని కలెక్టర్ తెలిపారు. కొనుగోలు కేంద్రాల వద్ద వచ్చిన ధాన్యాన్ని ప్యాడి క్లీనర్ల ద్వారా ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని అన్నారు. నాణ్యత ప్రమాణాలను పరీక్షించి నాణ్యమైన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సన్న రకం ధాన్యం కొనుగోలు ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. రైస్ మిల్లుల వద్ద ఎటువంటి కోతలు లేకుండా చూడాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన మేర గన్ని బ్యాగులు అందుబాటులో పెట్టుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో మానిటరింగ్ అధికారి ఎం. శివ ప్రసాద్, పంచాయతీ కార్యదర్శులు అహ్మద్ బాషా, లక్ష్మణ్ బాబు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చెరువులను కుంటలను కాపాడండి



**అగ్నిధార న్యూస్ పెద్దపల్లి:** పెద్దపల్లి మండలం కొత్తపల్లి గ్రామంలోని చెరువులను, కుంటలను కబ్జా చేశారని కొత్తపల్లి ముదిరాజ్ కులస్తులు ఆవేదన చెంది సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి లో జిల్లా అదనపు కలెక్టర్ కు వినతి పత్రం అందజేసినారు మత్స్య పారిశ్రామిక సహకార సంఘ అధ్యక్షులు కలవేన రాజయ్య మాట్లాడుతూ కొత్తపల్లిలోని చెరువు, కుంటలను కబ్జా చేస్తూ వాటి విస్తీర్ణాన్ని తగ్గిస్తున్నారని ముదిరాజ్ కులస్తులు 250 కి పైగా కుటుంబాలు చెరువుకుంటలపై చేపలు పట్టుకుంటూ జీవనం సాగిస్తున్నారని కొత్తపల్లిలోని చెరువు కుంటల విస్తీర్ణం ఈ విధంగా ఉన్నాయని ఊర చెరువు సర్వే నెంబర్ 270- 270 బై 1 లో 300 ఎకరాలు కమ్మరి కుంట సర్వే నెంబర్ 304 లో 6-35 ఏ ఎర్రగుంట 332 లో 3-01ఎ 335 లో 0- 31 ఎ 340 లో 2-11ఏ 336 లో 0.39 ఎ గొల్లవానికుంట సర్వే నెంబర్ 476 లో1- 24 ఎ 477లో 9. 13 ఎ బ్రాహ్మణ కుంట 499 లో 6-39 ఎ బుర్రికుంట 560 లో 3-32 ఎ కేశనాది కుంట 616-617 బై 1లో 6.30 ఏ తుంగకుంట 491 లో 10-14ఏ ఉన్నాయని వాటి పూర్తి విస్తీర్ణాన్ని కబ్జా చేస్తూ తగ్గిస్తున్నారని ఆయా చెరువు కుంటలను సర్వే చేసి మా జీవనోపాధి అయిన చెరువు కుంటలను మా సంఘానికి ఇప్పించగలరని ఆయన అన్నారు వారి వెంట ముదిరాజ్ సేవాదళం జిల్లా ఉపాధ్యక్షులు కలవేనా శ్రీనివాస్, సంఘ డైరెక్టర్లు సాన వేనా నాగరాజ్, నరేష్,ఓదెలు, శంకరయ్య, శ్రీనివాసులు. మరియు ముదిరాజ్ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్‌కు హరీశ్ సవాల్

**హైదరాబాద్ :** రైతు రుణమాఫీపై కాంగ్రెస్ ప్రభుత్వం మాట తప్పి.. రైతులను మోసం చేసింది. ఇక్కడి ప్రజలను మోసం చేసింది చాలదన్నట్లు.. ఇప్పుడు మహారాష్ట్ర ప్రజలను మోసం చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి అక్కడికి వెళ్లి ప్రచారం చేస్తున్నారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు విమర్శించారు. ఆదివారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి పై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. వంద రోజుల్లో ఆరు గ్యారంటీల అమలుపై ఎక్కడైనా బహిరంగ చర్చకు సిద్ధమని సవాల్ చేశారు. ఆరు హామీల్లో మొదటి హామీనే అమలు చేయలేదని విమర్శించారు. కానీ, రేవంత్ రెడ్డి మహారాష్ట్రకు వెళ్లి అబద్ధాలు చెబుతున్నారని హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు రూ. 2500 ఇస్తామని హామీ ఇచ్చింది.. ఇప్పటికీ 11 నెలలు అవుతోంది.. మహిళలకు డబ్బులు ఇచ్చారా? అని హరీశ్ రావు ప్రశ్నించారు. మహారాష్ట్రకు వెళ్లి మాత్రం తెలంగాణలో ఇచ్చిన హామీలన్నీ అమలు చేసినట్లు చెబుతున్నారని రేవంత్ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. 40లక్షల మందికి రుణమాఫీ జరిగిందని ఏఐసీసీ ట్విటర్ లో ప్రచారం చేస్తోంది.. 20లక్షల మంది రైతులకే రుణమాఫీ జరిగింది.. ఇంకా 22లక్షల మందికి రుణమాఫీ చేయాల్సి ఉంది. ఆలస్యంగా చేసిన రుణమాఫీ వల్ల రైతులు వడ్డీ కట్టాల్సి వచ్చిందని హరీశ్ రావు అన్నారురైతు భరోసా ఇప్పటి వరకు ఇవ్వలేదు. వరికి బోనస్ తెలంగాణలో ఎక్కడైనా ఇస్తున్నారా? రైతులకు ఇచ్చిన ఒక్క హామీ కూడా అమలు చేయలేదని మహారాష్ట్రలో రేవంత్ ఎందుకు చెప్పలేదని హరీశ్ రావు ప్రశ్నించారు. 10నెలల్లో 50వేల ఉద్యోగాలు ఇచ్చామని ప్రచారం చేసుకుంటున్నారు.. మహారాష్ట్రలో కాంగ్రెస్ మోసం చేసే విధంగా మ్యానిఫెస్టోలో పెట్టింది. మహారాష్ట్రలో తప్పుడు పత్రికా ప్రకటనలు ఇస్తున్నారు. 24గంటల విద్యుత్ ఘనత కేసీఆర్ కే దక్కుతుందని హరీశ్ రావు అన్నారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో ట్విస్ట్

**హైదరాబాద్ :** తెలంగాణలో గత ప్రభుత్వం చేసిన నిర్వాకాలకు నిలువెత్తు నిదర్శనం ఫోన్ ట్యాపింగ్ కేసు. ప్రతిపక్షనేతలు, అధికారుల ఫోన్లు ట్యాప్ చేస్తూ వారికి కదలికలపై గత ప్రభుత్వం నిఘా పెట్టింది. అంతేకాదు.. అనుమానం ఉన్న సొంత మా పార్టీ నేతలు కూడా బాధితుల జాబితాలో ఉన్నారనే వాదన కూడా ఉంది. ఇక్కడితో ఆగినా రకంగా ఉండేది. న్యాయమూర్తుల ఫోన్లు కూడా ట్యాప్ అయ్యాయనే వారు కూడా చాలా మంది ఉన్నారు. ఇంకా లోతుగా విచారిస్తే మరిన్ని సంచలనాలు బయటపడే అవకాశం లేకపోలేదు.బీఆర్ఎస్‌కు మరో షాక్ తగిలింది. ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యకు నోటీసులు వెళ్లాయి. విచారణకు హాజరుకావాలని నోటీసులిచ్చారు పోలీసులు. అయితే ఈ కేసులో కీలక నిందితుడిగా ఉన్న ప్రభాకర్ రావుకు ఇటీవల అమెరికా గ్రీన్ కార్డు మంజూరు చేసింది. దీంతో ఈ కేసు కీలక మలుపు తిరిగింది. ప్రభాకర్ రావు డైరెక్షన్‌లోనే ఫోన్ ట్యాపింగ్ జరిగిందని ఈ కేసులోని నిందుతులంతా స్టేట్మెంట్ ఇచ్చారు. అయితే.. ముందుగానే ఇదంతా గ్రహించిన ఆయన పక్కా ప్లాన్ చేసి అమెరికాకు పరార్ అయ్యారు. అమెరికాలోని ఉన్న తన కుటుంబ సభ్యుల ద్వారా గ్రీన్‌కార్డుకు అప్లై చేసుకున్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎలక్షన్ రిజల్ట్స్ రాకముందు నుంచే అమెరికాలో సెటిల్ అవ్వడానికి ఏర్పాట్లు మొదలు పెట్టారు. ఇక కేసు నమోదైన మరుసటి రోజే తిరుపతి మీదుగా చెన్నై వెళ్లి అక్కడి నుంచి ఆయన అమెరికాకు పారిపోయారు.కేసులో ప్రధాన నిందితుడికి అమెరికా గ్రీన్ కార్డు మంజూరు చేయడం విచారణ అధికారులకు ఒకింత తలనొప్పి తప్పదని అనిపిస్తోంది. అయితే.. అధికారులు కూడా ప్లాన్ బీ రెడీ చేసుకున్నట్టు తెలుస్తోంది. ఆయన కార్డుకి ఎప్పుడు అప్లై చేశారు? పర్మిషన్ ఎప్పుడు వచ్చింది అనే విషయాలపై ఆరా తీస్తున్నారు. రెడ్ కార్నర్ నోటీసులు త్వరగా ఇంటర్ పోల్‌కు అందించేందుకు పోలీసులు ప్రయత్నాలు చేస్తున్నారు. దీనికి సీబీఐ సాయం కూడా కోరే అవకాశం ఉంది. మొత్తానికి గ్రీన్ కార్డు మంజూరుతో కేసు విచారణ మరో మలుపు తిరిగిందనే చెప్పాలి.

## మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలు మరువలేనివి

**మౌలానా అబుల్ కలాం ఆజాద్ యూత్ అధ్యక్షులు ముజహిద్ ఆదిల్**

**ఘనంగా జాతీయ విద్యా దినోత్సవ వేడుకలు..**

**జగిత్యాల :** భారతరత్న, దేశ మొదటి మాజీ విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలు మరువలేనివని మౌలానా అబుల్ కలాం ఆజాద్ యూత్ అధ్యక్షులు ముజహిద్ ఆదిల్ అన్నారు. సోమవారం పట్టణంలోని తీన్ ఖని చౌరస్తా వద్ద మున్సిపల్ ఆధ్వర్యంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి, జాతీయ విద్యా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో ఆయన చేసిన పోరాటం మరువలేనిదని, దేశ స్వాతంత్ర్యం అనంతరం దేశ మొదటి విద్యా శాఖ మంత్రిగా విశేష సేవలందించి, దేశంలో విద్యా వ్యవస్థను పటిష్టం చేయడానికి అనేక చర్యలు చేపట్టారన్నారు. దేశ మహనీయుల జయంతులు, వర్ధంతులు అధికారికంగా నిర్వహిస్తున్నప్పటికీ భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి ఉత్సవాలు నిర్వహించకపోవడం సరికాదని, రానున్న భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించాలని, జగిత్యాల పట్టణంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ స్మారక చిహ్నాన్ని ఏర్పాటు చేయాలని కోరారు.

# బోనస్ ఆపడానికి ఎత్తుగడలు

**కరీంనగర్ :** రైతులకు బోనస్ చెల్లించకపోవడంపై కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వడ్ల పైసలన్నీ మిత్తీతో సహా కేంద్రమే చెల్లిస్తోందన్నారు. అయినప్పటికీ వడ్లు కొనివ్వడానికి కాంగ్రెస్ ప్రభుత్వానికి వచ్చిన మిత్తీతో సహా నొప్పి ఏందని ప్రశ్నించారు.కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం కొత్తగట్టు లో ధాన్యం కొనుగోళ్ళను కేంద్రమంత్రి బండి సంజయ్ పరిశీలించారు. వడ్ల కొనుగోలులో రైతులు పడుతున్న ఇబ్బందులపై ఆరా తీశారు. 'నేషనల్ హైవేపైన వడ్లు పోశారు? ఎన్నాళ్లయింది? వడ్లు కొంటున్నారా? బోనస్ ఇచ్చారా? కనీస మద్దతు ధర ఇస్తున్నారా? తాలు, తరుగు, తేమ లేకుండా వడ్లు కొంటున్నారా?"అని అడిగారు. నెలరోజులైనా వడ్లు కొనడం లేదని, అడ్డికి పావుశేరు బ్రోకర్లకు అమ్ముకోవాల్సి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. వరికోసి నెలరోజులు అవుతున్నా ఇంకా కొనుగోలు కాలేదని...ప్రతి ఏటా నష్టపోతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని తెలిపారు. రైతుల సమస్యలను విన్న బండి సంజయ్ రాష్ట్ర ప్రభుత్వ తీరుపై ఫైర్ అయ్యారు. మిత్తీతో సహా వడ్ల పైసలన్నీ కేంద్రమే ఇస్తోందని తెలిపారు. సుతిలి తాడుసహా రవాణా ఖర్చులన్నీ కేంద్రం భరిస్తోందని ఇలాంటి పరిస్థితుల్లో వడ్ల కొనడానికి మీకున్న నొప్పేందని ప్రశ్నించారు.వడ్ల కొనుగోలు



విషయంలో రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన యాక్షన్ ప్లాన్ కు, ఆచరణకు పొంతనే లేదన్నారు. కొనుగోలు కేంద్రాలు కూడా నేటికీ పూర్తిగా ప్రారంభించలేదని పేర్కొంటూ సర్కార్ గణాంకాలతోసహా వివరిస్తూ కాంగ్రెస్ ను తూర్పారపట్టారు.ఈ వానా కాలం సీజన్ లో 95 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు సేకరించాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. గత నెల అక్టోబర్ ఒకటో తేదీ నుండే వడ్లు కొనుగోలు చేస్తామని ప్రకటించారు. 7,572 వడ్ల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినం, అక్టోబర్ నెలలోనే 8 లక్షల మెట్రిక్ టన్నులు, నవంబర్ లో 33 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లను కొనుగోలు చేస్తామని చెప్పారు. ఏ నెల ఎన్ని లక్షల మెట్రిక్ టన్నుల వడ్లను కొనాలో కూడా యాక్షన్ ప్లాన్ ప్రకటించారు. కానీ నవంబర్ 10 వరకు ప్రభుత్వ లెక్కల ప్రకారం 20 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు కూడా కొనుగోలు చేయలేదన్నారు. రైతులు ఇంత గోస పడుతుంటే ఇప్పటి వరకు పూర్తిస్థాయిలో కొనుగోలు కేంద్రాలు కూడా ఓపెన్ చేయలేదంటే ఏమనాలని ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా 7,572 వడ్ల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినప్పుడు...6017 కేంద్రాలు మాత్రమే ఓపెన్ చేసిర్రు. ఇంకా 1724 కేంద్రాలు ఇంకా ఓపెనే చేయలే.. మరి ఈ ప్రభుత్వాన్ని ఏమనాలన్నారు. గతేడాదితో పోలిస్తే కూడా ఈసారి చాలా తక్కువ వడ్లు కొన్నారని తెలిపారు. గత ఏడాది ఇదే సమయానికి 2 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు కొన్నారని తెలిపారు. ఈసారి లక్ష మెట్రిక్ టన్నులు కూడా కొనలే. అందుకే నేను పదేపదే చెబుతున్న. రైతులు, తెలంగాణ ప్రజల పరిస్థితి పెనం మీద నుండి పొయ్యిలో పడ్డట్లయిందని... పోనీ వడ్లు రాలేదా? అంటే... ఇప్పటికే 30 లక్షల మెట్రిక్ టన్నులకుపైగా వడ్లు వచ్చినయ్. రైతులంతా నెలరోజులు కొనుగోలు కేంద్రాల్లోనే వడ్లు పోసి ఎదురు చూసిర్రు. రోడ్లపైన రాశులు పోసిర్రు.. అయినా ప్రభుత్వం వడ్లు కొనకుండా అరిగోస పెట్టడంతో విసిగిపోయిన రైతులు అడ్డికి పావుశేరుకు మిల్లర్లకు అమ్ముకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

# వికారాబాద్‌లో కలెక్టర్‌పై దాడి

**హైదరాబాద్ :** విరాకాబాద్ జిల్లా దుద్యాల మండలం లగచర్లలో ఉద్రిక్తత చోటు చేసుకుంది. స్థానిక రైతులు కలెక్టర్ ప్రతీక్ జైన్, ఇతర అధికారుల వాహనాలపై రాళ్లు, కర్రలతో దాడి చేశారు. దీంతో పోలీసులు అప్రమత్తమై ఆందోళన కారులను అడ్డుకున్నారు. పూర్తి వివరాల్లోకి వెళితే.. ఫార్మా సంస్థ ఏర్పాటుకు సంబంధించి భూసేకరణకోసం దుద్యాల మండలం లగచర్ల గ్రామానికి చెందిన రైతులతో ప్రభుత్వం కొద్దికాలంగా సంప్రదింపులు జరుపుతోంది. ఫార్మా సంస్థ ఏర్పాటును రైతులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు.ఫార్మా పరిశ్రమ ఏర్పాటుకోసం అధికారులు ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని దుద్యాల శివారులో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, కొడంగల్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (కడా) ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, అదనపు కలెక్టర్ లింగనాయక్, సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్ తదితరులు వెళ్లారు. దుద్యాల శివారులో ప్రజాభిప్రాయ సేకరణ ఏర్పాటు చేస్తే.. రైతులు మాత్రం లగచర్లలోనే ఉండిపోయారు. దీంతో కలెక్టర్, అధికారులు రైతులు ఉన్న ప్రాంతానికి వెళ్లారు. కలెక్టర్, అధికారుల వాహనాలు గ్రామం వద్దకు చేరుకోగానే రైతులు ఒక్కసారిగా రాళ్లు, కర్రలతో దాడికి దిగారు. ఈ రాళ్లదాడిలో మూడు వాహనాలు ధ్వంసం అయ్యాయి.ఈ క్రమంలో కలెక్టర్, అధికారులు రైతులకు సర్దిచెప్పే ప్రయత్నం చేశారు. అయినా వినకుండా కొందరు స్థానికులు అధికారులపై దాడికి పాల్పడ్డారు. ఓ అధికారిని కర్రలతో కొట్టారు. కలెక్టర్ పైనా ఓ మహిళ చేయి చేసుకోవటంతో తీవ్ర ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. పోలీసులు అప్రమత్తమై రైతులను అదుపుచేసే ప్రయత్నం చేశారు. గ్రామంకు భారీగా పోలీసు బలగాలు చేరుకొని రైతులను అడ్డుకున్నారు.

**రేవంత్ పై ఆగ్రహం..అది**

విరాకాబాద్ జిల్లా దుద్యాల మండలం లగచర్లలో ఉద్రిక్తత చోటు చేసుకుంది. స్థానిక రైతులు కలెక్టర్ ప్రతీక్ జైన్, ఇతర అధికారుల వాహనాలపై రాళ్లు, కర్రలతో దాడి చేశారు. దీంతో పోలీసులు అప్రమత్తమై ఆందోళనకారులను అడ్డుకున్నారు. ఈ ఘటనపై మాజీమంత్రి హరీష్ రావు కీలక వ్యాఖ్యలు చేశారు.ఫార్మా సంస్థ ఏర్పాటుకు సంబంధించి



భూసేకరణ కోసం.. దుద్యాల మండలం లగచర్ల గ్రామానికి చెందిన రైతులతో ప్రభుత్వం కొద్దికాలంగా సంప్రదింపులు జరుపుతోంది. ఫార్మా సంస్థ ఏర్పాటును రైతులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఫార్మా పరిశ్రమ ఏర్పాటు కోసం అధికారులు ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని దుద్యాల శివారులో ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, కొడంగల్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, అదనపు కలెక్టర్ లింగనాయక్, సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్ వెళ్లారు. దుద్యాల శివారులో ప్రజాభిప్రాయ సేకరణ ఏర్పాటు చేస్తే.. రైతులు మాత్రం లగచర్లలోనే ఉండిపోయారు.దీంతో కలెక్టర్, అధికారులు రైతులు ఉన్న ప్రాంతానికి వెళ్లారు. కలెక్టర్, అధికారుల వాహనాలు గ్రామం వద్దకు చేరుకోగానే రైతులు ఒక్కసారిగా రాళ్లు, కర్రలతో దాడికి దిగారు. ఈ రాళ్లదాడిలో మూడు వాహనాలు ధ్వంసం అయ్యాయి. కలెక్టర్, అధికారులు రైతులకు సర్దిచెప్పే ప్రయత్నం చేశారు. వినకుండా కొందరు అధికారులపై దాడికి పాల్పడ్డారు. ఓ అధికారిని కర్రలతో కొట్టారు. కలెక్టర్ పైనా ఓ మహిళ చేయి చేసుకుంది. దీంతో తీవ్ర ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. పోలీసులు అప్రమత్తమై రైతులను అదుపుచేసే ప్రయత్నం చేశారు.ఘటనపై మాజీమంత్రి, బీఆర్ఎస్ ముఖ్యనేత హరీష్ రావు స్పందించారు. సీఎం రేవంత్‌పై విమర్శలు గుప్పించారు. 'గరీబి హటావో అని ఇందిరా గాంధీ పిలుపునిస్తే.. ఫార్మా సిటీ పేరుతో పచ్చని పంట పొలాల నుండి కిసాన్ హటావో అని పిలుపునిస్తున్నడు రేవంత్ రెడ్డి. రేవంత్ పాలన పిచ్చోడి చేతిలో రాయిలా తయారైంది. ఆ రాయి ఈరోజు ముఖ్యమంత్రి సొంత జిల్లా అయిన వికారాబాద్ రైతన్నల నెత్తిన పడింది' అని హరీష్ రావు విమర్శించారు.రేవంత్ మీద ఉన్న కోపాన్ని జిల్లా కలెక్టర్, ప్రభుత్వ అధికారుల మీద చూపుతున్నారు. రేవంత్ చేస్తున్న అసమర్థ పాలనకు ఐఎఎస్‌లు, ప్రభుత్వ అధికారులు ప్రజాగ్రహానికి గురవుతున్నారు. ఫార్మా సిటీ కోసం కెసీఆర్ హైద్రాబాద్‌కు దగ్గరగా, కాలుష్యం లేకుండా, జీరో వ్యర్థాలతో 15 వేల ఎకరాలు సేకరించి సిద్దం చేసిండు. పర్యావరణం, అటవీ సహా అన్ని రకాల అనుమతులు వచ్చిన దాన్ని పక్కన బెట్టి పచ్చటి పొలాల్లో ఫార్మా చిచ్చు బెడుతున్నడు' అని హరీష్ రావు వ్యాఖ్యానించారు.'జహీరాబాద్ న్యాల్కల్ మండలంలోనూ దాదాపు ఇదే పరిస్థితి. ఫార్మసిటీ కోసం సేకరించిన భూమిని తన రియల్ ఎస్టేట్ దందా కోసం వినియోగించే కుట్రతో ఈ సమస్య మొదలైంది. నీ మీద, నీ పాలన మీద తిరగబడని వర్గం ఏదైనా ఉందా రేవంత్ రెడ్డి? ఇప్పటికైనా పిచ్చి పనులు మాని పరిపాలన మీద దృష్టి పెట్టాలని, పచ్చని పొలాల్లో ఫార్మా కంపెనీ ఏర్పాటు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని బిఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం' అని హరీష్ ట్వీట్ చేశారు.

## ఆరోగ్య శ్రీ సేవలను పొందడం
# ప్రజలు హక్కుగా భావించాలి

**ప్రభుత్వ ఆస్పత్రులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి**

**సీఎం సహాయ నిదితో నిరుపేదలకు ఆర్థిక భరోసా**

**ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి**

ఆరోగ్యశ్రీ సేవలను పొందడం ప్రజలు హక్కుగా భావించాలని మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి అన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో సోమవారం రాయికల్ మండలం 102 మందికి రు. 48.21లక్షలు చెక్కులు, సారంగాపూర్, బీర్ పూర్ మండలాలకు చెందిన 104 మందికి రు.57.18 లక్షలు మొత్తం రు.1 కోటి 5 లక్షల విలువైనసీఎం సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు జీవన్ రెడ్డి పంపిణీ చేశారు.సీఎం సహాయ నిది చెక్కులు తీసుకునేందుకు వచ్చిన లబ్ధిదారులను ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పేరు పేరున పలుకరిస్తూ..ఆప్యాయంగా మాట్లాడుతూ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు..ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి మాట్లాడుతూ నిరుపేదలకు ఉచితంగా కార్పొరేట్ స్థాయిలో వైద్య సేవలు అందించేందుకు ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా దివంగత ముఖ్యమంత్రి వై ఎస్ రాజశేఖర్ రెడ్డి ఆరోగ్య శ్రీ పథకాన్ని ప్రవేశపెట్టారని ఆయన గుర్తు చేశారు..ప్రజలకు విద్యా, వైద్య ఉచితంగా అందించడం ప్రభుత్వ బాధ్యత గా భావించి సీ ఏం రేవంత్ రెడ్డి ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్య సదుపాయాలు మెరుగు పర్చడంతోపాటు, ఆరోగ్య శ్రీ తో కార్పొరేట్ ఆస్పత్రుల్లో వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. ఆరోగ్యశ్రీ లో ఉచిత వైద్య సేవలను 5 లక్షల నుండి రు.10 లక్షలు పెంచారని, ప్రజలు ఆరోగ్యశ్రీ కింద ఉచితంగా వైద్య సేవలు పొందాలని,అలాగే



ప్రజలు ఆరోగ్య శ్రీ వైద్య సేవలు వినియోగించుకోవడం హక్కుగా భావించాలన్నారు.ఆరోగ్య శ్రీ లో లేని వైద్య సేవలకు నిరుపేదలకు ఆర్థికంగా తోడుగా నిలిచేందుకు, ఆర్థిక భరోసా కల్పించేందుకు సీ ఏం సహాయ నిది తోడ్పడుతుందని చెప్పారు. ఆరోగ్య శ్రీ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. ప్రజలకు అన్ని వేళలా అందుబాటు లో ఉండి సేవలు అందిస్తానని హామీ ఇచ్చారు..ఎవరికి ఏ ఆపద ఉన్న నేనున్నాను.. ఫోన్ చేస్తే సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మూడు మండలాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు మసర్ధి రమేష్, జితేందర్ యాదవ్, కొంద్ర రామచంద్రారెడ్డి, గోపు రాజిరెడ్డి,ఎన్నం మధుకర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com